
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
ఆదివారం, 6 జూలై 2025

వెంకటేష్ ఖని ఓసీకి
త్వరలో భూమి పూజ
- నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి
- సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం

6





నేడు తొలి ఏకాదశి
- ప్రారంభంకానున్న చతుర్మాస దీక్షలు
- వేడుకలకు ముస్తాబైన ఆలయాలు
- ఈ రోజు ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు
- పేలాల పిండిలో ఆరోగ్య రహస్యం

7

నమో నారసింహా..
- ఖమ్మంలో కన్నుల పండువగా గిరి ప్రదక్షిణ
- కోలాహలంగా స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం
- వేలాదిగా హాజరైన భక్తులు

7


గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్న భక్తులు


మణుగూరు ప్రకాశవనం కాలనీలో పీరీల ఊరేగింపు

అసైయ్ దుల్లా హోరతి..
- నేడు మొహర్రం
- పది రోజులుగా పీర్ల సావిడిల వద్ద ప్రత్యేక పూజలు
- నిప్పులగుండాన్ని తొక్కనున్న భక్తులు

7



పెరిగి.. తగ్గుతున్న గోదావరి
భద్రాద్రి వద్ద ఈ సీజన్‌లో తొలిసారి 20 అడుగులు దాటిన ప్రవాహం

భద్రాచలం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలో గోదావరి నీటిమట్టం గత 24 గంటల్లో పెరిగి క్రమేపి తగ్గుముఖం పట్టింది. శుక్రవారం అర్ధరాత్రి 17.5 అడుగులున్న గోదావరి నీటిమట్టం శనివారం ఉదయం 6గంటలకు 19.4 అడుగులకు చేరుకుంది. మధ్యాహ్నం 1 గంటకు 20.3 అడుగులకు చేరుకొని అనంతరం 4గంటల వరకు నిలకడగా ఉంది. సాయంత్రం 5 గంటలకు గోదావరి స్వల్పంగా తగ్గడం ప్రారంభించింది. రాత్రి 7గంటలకు 20.1అడుగుకు నీటిమట్టం తగ్గింది. కాగా గోదావరి స్నానఘట్టాల వద్దకు ఈ సీజన్‌లో తొలిసారి గోదావరి ప్రవాహం చేరింది.

టోల్ పేరుతో.. పెంచారు!
- విద్యార్థుల బస్‌పాస్‌ల ధరలను పెంచిన ఆర్టీసీ అధికారులు
- గత నెలలోనే పాస్‌లు ఇవ్వాల్సి ఉన్నా జాప్యం
- ఈ నెలలో ప్రారంభమైన జారీ
- ప్రతీ పాఠశాల, కళాశాలకు ప్రత్యేకంగా యూజర్ నేమ్, పాస్‌వర్డ్

ఖమ్మం ఖానాపురం హవేలీ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు పునఃప్రారంభమై 12వతేదీకి నెలవుతుంది. కానీ ఆర్టీసీ అధికారులు టోల్ చార్జీలు పెరిగాయన్న కారణం చూపి గత నెలలో విద్యార్థులకు బస్ పాసులను జారీ చేయలేదు. వాస్తవానికి టోల్ గేట్లు ఉన్న ప్రాంతాల్లో చార్జీలు పెంచాల్సి ఉండగా.. టోల్ గేట్లు లేని రూట్లలోని విద్యార్థుల బస్‌పాసుల ధరలు కూడా పెంచారు. ఈ క్రమంలో ఈ నెల మొదటి వారం నుంచి వివిధ రకాల బస్ పాసులను జారీచేస్తున్నారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులపై కొంత ఆర్థిక భారం తప్పటం లేదు. ఉమ్మడి జిల్లాలోని ఏడు డిపోలు ఖమ్మం, మధిర, సత్తుపల్లి, మణుగూరు, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు డిపోల పరిధిలోని విద్యార్థులకు ఉచిత, రాయితీ బస్సు పాసులు అందించేందుకు ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. వారం రోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని డిపోల పరిధిలో బస్‌పాసులు జారీచేస్తు



న్నారు. గతేడాది 12ఏళ్ల లోపు విద్యార్థులు 4,436 మంది, 18ఏళ్లలోపు బాలికలు 7658మందికి, ఇక 15,442 వివిధ రకాల రాయితీ బసు పాస్‌లను అందించారు. ఈ విద్యా సంవత్సరం ఈ నెల 12 నుంచి ప్రారంభంకాగా ప్రస్తుతానికి సుమారు 800 పాసులే అందించినట్లు తెలిసింది.

20 కిలోమీటర్లలోపు ఉచిత పాసులు

పన్నెండేళ్ల లోపు బాలురు, 18 ఏళ్లలోపు బాలికలకు 20కిలోమీటర్లలోపు ప్రయాణానికి ఆర్టీసీ ఉచిత బస్ పాసులు అందిస్తోంది. పదో (మిగతా 6వ పేజీలో)

నెల క్రితం జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా వాకిటి శ్రీహరి నియమితులయ్యారు. దాంతో ఇటు జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహణ.. అటు అధికార పార్టీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు పరిస్థితి విచిత్రంగా మారింది. అంతకుముందు ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి పలుమార్లు జిల్లాకు వచ్చి డిప్యూటీ సీఎం, ఇద్దరు మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇరు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ శ్రీహరి ఇన్‌చార్జ్ మంత్రి అయ్యాక ఆయన జిల్లా పర్యటన జరగకపోవడం గమనార్హం. గత నెల 18న జిల్లా పర్యటనకు వచ్చినా.. సమీక్షపై షెడ్యూల్ ప్రకటించినా.. ఉమ్మడి జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడంతో నాటి పర్యటన, సమీక్ష రెండూ రద్దయ్యాయి. మరోమారు వస్తానని చెప్పి వెళ్లిన ఆయన ఇప్పటికీ జిల్లా వైపు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే నామినేటెడ్ పదవుల కేటాయింపు బాధ్యతను సీఎం రేవంత్‌రెడ్డి ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించడంతో శ్రీహరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ శ్రేణుల్లో కనిపిస్తోంది. మొత్తంగా 'శ్రీహరీ.. రారేమీ' అంటూ జిల్లావాసులు, కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూస్తున్నారు.



శ్రీహరీ.. రారేమీ?

- ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి కోసం ఎదురుచూపు
- జిల్లా సమీక్ష నిర్వహణపై నెలకొన్న సందిగ్ధం
- నామినేటెడ్ పదవుల కేటాయింపుపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు

ఖమ్మం, జూలై 5 (ఆంధ్రజ్యోతిప్రతినిధి) : ఇటు జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ పథకాల నిర్వహణపై సమీక్ష. అటు అధికార పార్టీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు పరిస్థితి విచిత్రంగా మారింది. అదెందుకంటారా.. గతంలో ఉమ్మడిజిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానంలో ఇటీవల మంత్రివర్గ విస్తరణ తర్వాత పశుసంవర్థక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇన్‌చార్జ్ మంత్రిగా నియమితులయ్యారు. కోమటిరెడ్డి సుమారు ఏడాదిన్నర పాటు ఇన్‌చార్జ్ మంత్రిగా పలు మార్లు జిల్లాకు వచ్చి సమీక్ష నిర్వహించారు. ఇక నెలక్రితం ఇన్‌చార్జ్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వాకిటి శ్రీహరి ఇప్పటి వరకు జిల్లాలో సమీక్ష నిర్వహించలేదు. వాస్తవానికి గత నెల 18న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనకు వచ్చినప్పుడు ఇన్‌చార్జ్ మంత్రి వాకిటిశ్రీహరి కూడా ఖమ్మం జిల్లా పర్యటన, అధికారులతో సమీక్ష సమావేశం ఖరారు చేసుకున్నారు. కానీ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మరో ఇద్దరు మంత్రులకు ఈ సమీక్ష గురించి సమాచారం ఇవ్వలేదు. వాస్తవానికి జిల్లా సమీక్ష అంటే జిల్లాలోని అన్నిశాఖల అధికారులతో పాటు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, అధికార, విపక్ష ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాల్సి ఉంటుంది. అవేం చేయకుండా మంత్రి తనకు తానుగా జిల్లా సమీక్ష నిర్వహించబోతున్నట్లు గత నెల 17న రాత్రి 9గంటల సమయంలో అధికారిక షెడ్యూల్ ఖరారుచేసుకున్నారు.

'నామినేటెడ్' నివేదికలపై ఉత్కంఠ

నామిటేడెడ్ పదవుల నియామక బాధ్యతలను ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వాటిపై త్వరితగతిన తనకు నివేదికలు ఇవ్వాలని సూచిస్తూ వస్తున్నారు. ఇటీవల ఇన్‌చార్జ్ మంత్రిగా నియమితులైన శ్రీహరికి ఉమ్మడి ఖమ్మం జిల్లాపై ఎలాంటి అవగాహన లేదు. జిల్లాలో (మిగతా 6వ పేజీలో)

గ్రహించి.. ఉపదేశించిన భట్టి..

తన షెడ్యూల్ ప్రకారం శ్రీహరి గత 18న ఉదయమే మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నివాసానికి వచ్చారు. అయితే సమీక్ష విషయం మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులకు తెలపలేదన్న విషయాన్ని గ్రహించిన భట్టి శ్రీహరికి ఉపదేశం చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో వచ్చినప్పుడు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, అన్నిశాఖల అధికారులు, మిగిలిన మంత్రులు కూడా ఉండాలని, వారికి ఆహ్వానం లేకుండా సమీక్ష చేస్తే ఇబ్బందులు తలెత్తుతాయని చెప్పడంతో పరిస్థితి అర్థం చేసుకున్న శ్రీహరి.. తాను ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో మరోసారి వచ్చి సమీక్ష నిర్వహిస్తానని మీడియాకు చెప్పి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఇప్పటివరకు ఇన్‌చార్జ్ మంత్రిగా ఆయన జిల్లా పర్యటన ఖరారు కాలేదు.


ఫారెస్టు అధికారి కర్నావత్ వెంకన్న

అటవీ అధికారి వెంకన్న పునర్నియామకం
- ఖమ్మం ఎఫ్‌డీవోగా బాధ్యతల స్వీకరణ
- గతంలో పలు ఆరోపణలతో ఉద్యోగం నుంచి తొలగింపు
- విచారణల తర్వాత మళ్లీ నియమించిన ప్రభుత్వం

ఇల్లెందు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందులో అటవీ శాఖ అసిస్టెంట్ కన్జర్వేటర్‌గా, ఫారెస్టు డివిజనల్ అధికారిగా పనిచేసి ఉద్యోగం నుంచి తొలగించబడిన కర్నావత్ వెంకన్నను రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌డీవోగా పునర్నియమించింది. భద్రాద్రి జిల్లా ఇల్లెందు మండలంలో భూ సేకరణలకు సంబంధించి అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదులతో 2024 సెప్టెంబరు 24న వెంకన్నను ఉద్యోగం నుంచి తొలగిస్తూ (మిగతా 6వ పేజీలో)

వసతి వెతలు!


తాళం వేసిన పోస్ట్ మెట్రిక్ వసతి గృహం

- నెలరోజులైనా తెరుచుకోని దుమ్ముగూడెం ఎస్టీ పోస్ట్ మెట్రిక్ వసతిగృహం
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆదివాసీ విద్యార్థినులు
- సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం

దుమ్ముగూడెం జూలై 5(ఆంధ్రజ్యోతి): కళాశాల ప్రారంభమై నెలవుతున్నా దుమ్ముగూడెం షెడ్యూల్ తెగల విద్యార్థినుల పోస్ట్‌మెట్రిక్ వసతి గృహం ఇంకా తెరుచుకోకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి సెలవుల తరువాత జూన్ 2న కళాశాల ప్రారంభం కాగా జూలై 5వ తేదీ వరకు కూడా విద్యార్థినులకు భోజనం, వసతి సదుపాయం కల్పించలేదు. దీంతో కళాశాలకు దగ్గరగా ఉన్న గ్రామాలకు చెందిన కొందరు విద్యార్థినులు రోజూ ఇళ్లనుంచే తరగతులకు హాజరవుతుండగా మిగతావారు తరగతులకు హాజరుకాలేకపోతున్నారు. కాగా హస్టల్ భవనానికి అద్దె ఖరారు కాకపోవడం, చెల్లింపు సమస్యలతోపాటు నీటి వసతి లేని కారణంగా వసతిగృహం తెరుచుకోవడం లేదని తెలుస్తోంది. గత విద్యాసంవత్సరంలోనే ఆ వసతిగృహానికి సంబంధించిన పలు సమస్యలుండగా అధికారులు సకాలంలో పరిష్కరించలేదన్న విమర్శలున్నాయి.

కళాశాల తెరిచి నెలయినా...

దుమ్ముగూడెం ప్రభుత్వజూనియర్ కళాశాలకు అనుబంధంగా ఉన్న ఆదివాసీ విద్యార్థినుల పోస్ట్ మెట్రిక్ వసతిగృహం స్థానికంగా ఒక అద్దె భవనంలో నడుస్తోంది. గతంలో స్థానిక బీసీ వసతిగృహంలో పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు వసతి పొందగా, గత ఏడాది జూన్‌లో వీరి కోసం ప్రత్యేకంగా ఒక అద్దె భవనాన్ని తీసుకున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇంటర్ మొదటి, రెండు సంవత్సరాలకు సంబంధించిన సుమారు ఇరవై మంది విద్యార్థినులకు ఇక్కడ వసతి కల్పించాల్సి ఉంది. కళాశాల ఉన్న చోటే స్థానికంగా ఉండి చదవాలనుకున్న విద్యార్థినులు వసతిగృహానికి తాళం వేసి ఉండడంతో రోజూ వచ్చి నిరాశగా తిరిగి వెళ్తున్నారు.

సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం

దుమ్ముగూడెం గ్రామంలో అద్దె ప్రాతిపదికపై ఒక భవనంలో వసతిగృహం నడుస్తోంది. గిరిజన సంక్షేమ శాఖ చెల్లిస్తామంటున్న అద్దెకు, భవన యజమాని చేస్తున్న డిమాండ్‌కు పొంతన లేకపోవడంతో ఈ ఏడాది వసతిగృహం తెరుచుకునేలా కనబడడం లేదు. ఏడాదిగా అద్దె సమస్య ఉన్నా పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ అవాంతరం తలెత్తినట్లు తెలుస్తోంది. అలాగే అద్దె భవనంలో నీటి వసతి సమస్య కూడా ఉంది. భవనం పక్కనే ఉన్న ఒక ప్రైవేటు బోరు నుంచి తాగు, వాడకం నీటిని తమ మోటారుతో తోడుకుంటున్నారు. అయితే సదరు ప్రైవేటు వ్యక్తులు (మిగతా 6వ పేజీలో)

కుట్టుకూలి అందలే
- ఆర్థిక ఇబ్బందుల్లో మహిళా స్వయం సహాయక సంఘాలు
- గతేడాది 50వేల యూనిఫాంలకు మంజూరవని డబ్బులు
- డీఆర్డీఏ, విద్యాశాఖ మధ్య సమన్వయ లోపం

ఖమ్మం సంక్షేమ విభాగం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ నుంచి భవనాల నిర్మాణం లాంటి పెద్ద ప్రాజెక్టులను అందించి ప్రోత్సహిస్తోంది. అయితే ఖమ్మం జిల్లాలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు రాత్రింబవళ్లు కష్టపడి ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలకు విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించి ఇచ్చారు. విద్యాశాఖతో సమన్వయం చేసుకొని మహిళా సంఘాలకు డబ్బులు ఇప్పించాల్సిన జిల్లా గ్రామీణాభివృద్ధిలోని సెర్ప్ విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో గతేడాది యూనిఫాం తయారీ డబ్బులు ఇప్పటి వరకు మంజూరవలేదు.

పెండింగ్‌లో 2024-25తయారీ డబ్బులు

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పరిధిలోని సెర్ప్ విభాగం ద్వారా మహిళ స్వయం సహాయక సంఘాలతో 2024-25 సంవత్సరానికి గాను ప్రభుత్వ



పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలకు యూనిఫాంలు కుట్టించారు. సెర్ప్ ద్వారా విద్యాశాఖ నుంచి ఆర్డర్లు తీసుకొని మహిళా స్వయం సహాయక సంఘాలతో యూనిఫాం తయారు చేయించాల్సి ఉంటుంది. తయారు చేసిన యూనిఫాంను విద్యాశాఖకు పంపించి వారి ద్వారా సకాలంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు డబ్బులు ఇప్పించాల్సి ఉంది. కానీ ఖమ్మం జిల్లాలో గతేడాది 70వేలకు పైగా యూనిఫాం దుస్తులను మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేశారు. ఏడాది గడిచినా ఇంకా 50వేల యూనిఫాంలకు చెల్లింపులు జరపలేదని గ్రామాల్లోని మహిళ స్వయం సహాయక సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. గ్రామాల నుంచి వ్యయ ప్రయాసల కోర్చి మండల స్థాయిలోని ఏపీఎంల చుట్టూ పనులు మానుకొని మహిళలు తిరుగుతున్నారు. కుట్టుకూలీ డబ్బులు ఇవ్వాలని కోరుతున్నారు. మహిళలు గ్రామాల నుంచి కలెక్టర్‌ను కలిసేందుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

విద్యాశాఖ నుంచి వచ్చిన వాటిని పంపిణీ చేస్తున్నాం : సన్యాసయ్య, డీఆర్డీవో

గతేడాది ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలకు విద్యాశాఖ నుంచి ఆర్డర్లు తీసుకొని మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాం తయారు చేయించాం. విద్యాశాఖ నుంచి సరైన సమయానికి డబ్బులు రావటం లేదు. వచ్చిన డబ్బులను పంపిణీ చేస్తున్నాం. ఇంకా రావాల్సి ఉంది. సత్తుపల్లి లాంటి ప్రాంతాల్లో ఎక్కువ యూనిఫాంలకు డబ్బులు పెండింగ్‌లో ఉండటంపై విచారణ చేస్తాం. వారంలోపు క్లియర్ చేస్తాం.

కాంగ్రెస్‌లో బహిర్గతమైన విభేదాలు

- నిన్న పొదెం వ్యాఖ్యలతో రాజుకున్న వేడి
- సామాజిక మాధ్యమంలో ఎమ్మెల్యే వీరాభిమాని పోస్టు
- పోలీసులకు ఫిర్యాదు

భద్రాచలం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో విభేదాలు బహిర్గతమయ్యాయి. ఇటీవల దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంలో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకట్రావు అసలైన కాంగ్రెస్ వ్యక్తి కాదంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో వేడిని పుట్టించాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల్లో తమను దూరంగా ఉంచుతున్నారని కొందరు కార్యకర్తలు తన దృష్టికి తెచ్చినట్లు పేర్కొన్నారు. అయితే తమ నాయకుడిపై పొదెం వీరయ్య ఘాటుగా వ్యాఖ్యానించడంతో ఎమ్మెల్యే వీరాభిమాని రాయల శ్రీను వీరయ్యను విమర్శిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఈ క్రమంలో సామాజిక మాధ్యమంలో పోస్టు చేసిన శ్రీనుతోపాటు పొదెం వర్గంగా పేర్కొంటున్న మరో వ్యక్తితో వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో వీరయ్య అనుచర వర్గంలోని ఒకరు వచ్చి ఇరువురికి సర్దిచెప్పినట్లు తెలిసింది. శ్రీను మాత్రం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వినికిడి.

ఆయనకే దక్కిన గౌరవం..



రామయ్య సన్నిధిలో కీర్తనలు ఆలపిస్తున్న మంగళంపల్లి(ఫైల్)

- భక్తరామదాసు కీర్తనలకు జీవం పోసిన మంగళంపల్లి
- 2011లో దేవస్థానం ఆస్థాన విద్వాంసుడిగా బాధ్యతలు
- భద్రాద్రి రామయ్యతో బంధం అజరామరం
- నేడు బాలమురళీకృష్ణ 95వ జయంతి

భద్రాచలం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక సంగీత ప్రముఖ విద్వాంసుడిగా, వాగ్గేయకారుడిగా,సినీ సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన పద్మభూషణ్ డా.మంగళంపల్లి బాలమురళీకృష్ణకు భద్రాద్రి రామయ్యతో అజరామర సంబంధముంది. భక్తరామదాసు కీర్తనలను బహుళ ప్రచారంలో తెచ్చిన కలియుగ వాగ్గేయకారుడిగా మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఖ్యాతిగాంచారు. భక్తరామదాసు కీర్తనలను దేశ, విదేశాల్లో ఆబాల గోపాలం ఆలపించేలా చేసిన మహా గాయకుడు ఆయన. రెండుసార్లు భద్రాద్రికి వచ్చిన ఆయన రామదాసు కీర్తనలను రామయ్య సన్నిధిలో ఆలపించి సంగీత ప్రియులను భక్తి తన్మయత్వంలో ఓలలాడించారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ 95వ జయంతిని పురస్కరించుకొని ఆంధ్రజ్యోతి కథనం.

రామదాసు కీర్తనలకు జీవం పోశారు...

అపర భక్తాగ్రేసరుడిగా పేరుగాంచిన భక్తరామదాసు తన ఆరాధ్య దైవమైన రామయ్యను స్మరిస్తూ రాసి ఆలపించిన కీర్తనలకు డా.మంగళంపల్లి జీవం పోశారనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. దేశ విదేశాల్లో దశాబ్దాల పాటు రామదాసు కీర్తనలను అలవోకగా ప్రతి రామ భక్తుడు ఆలపిస్తున్నాడంటే అది డా. మంగళంపల్లి చలవే. రామదాసు ఆలపించిన కీర్తనలను తన గానంతో భక్తులను మైమరిపించేందుకు క్యాసెట్లను, సీడీల రూపంలో తొలినాళ్లలో తీసుకొచ్చారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే భద్రాద్రి దేవస్థానం సైతం ఇవే పాటలను ప్రత్యేక ఉత్సవాలు, పండగ పర్వదినాల్లో భక్తులకు శ్రావ్యంగా వినపడేలా మైకుల ద్వారా ప్రసారం చేయడం జరుగుతోంది.

ఆయనకే దక్కిన గౌరవం

తొలిసారిగా 1972లో భద్రాచలానికి వచ్చారు. భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో ముక్కోటిని పురస్కరించుకొని నిర్వహించిన వాగ్గేయకారోత్సవాల్లో పాల్గొనేందుకు ఆయన తొలిసారిగా వచ్చారు. అప్పటి భద్రాద్రి దేవస్థానం పాలక మండలి చైర్మన్ అల్లూరి మూర్తిరాజు, ఈవో నాగిరెడ్డి మంగళంపల్లిని భద్రాచలానికి ఆహ్వానించడం జరిగింది. 2011 ఫిబ్రవరి 10న ఆయన మరోసారి భద్రాచలానికి వచ్చారు. ఈ సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా ఉన్న ఆయనను భద్రాద్రి దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా కూడా ఉండాలని అప్పటి భద్రాద్రి దేవస్థానం ఈవో ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ కోరారు. దీంతో ఆయన అందుకు అంగీకరించడంతో భద్రాచలం దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా ఆయనను నియమించేందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి అప్పటి దేవాదాయ శాఖ కమిషనర్ ఆమోదానికి పంపగా అవి ఆమోదానికి నోచుకున్నాయి. దీంతో 2011 ఫిబ్రవరి 10న దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా డా.మంగళంపల్లి బాలమురళీకృష్ణతో భద్రాచలంలోని చిత్రకూట మండపంలో అప్పటి దేవస్థానం ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా బాధ్యతలు స్వీకరించడం తాను మహా ప్రసాదంగా భావిస్తున్నానని మంగళంపల్లి ఆనాడు పేర్కొన్నారు.

జంతు ప్రేమికా.. జాగ్రత్త!

- మూగజీవాల నుంచీ వ్యాధుల వ్యాప్తి
- పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి



ఖమ్మం వ్యవసాయం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మూగజీవాలంటే ఇష్టం లేని వారెవరుంటారు. ప్రస్తుత బిజీ బిజీ జీవితంలో అనేక కారణాలతో కుటుంబ బంధాలు దూరమవుతున్న నేపథ్యంలో.. ఇప్పుడు చాలామంది పెంపుడు జంతువుల్లోనే స్నేహితులను చూసుకుంటున్నారు. అంతేకాదు నిన్న మొన్నటి వరకూ సరదాకు, ఇంటి కాపలాకు పరిమితమైన కుక్కల పెంపకం ప్రస్తుతం స్టేటస్ సింబల్‌గా మారింది. అలాగే గుర్రాలు, కుందేళ్లు, పిల్లులతో పాటు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, కోతులు ఇలా ఎవరి అభిరుచికి తగినట్టు వారు జంతువులను పెంచుకుంటున్నారు. ఎంతో ఇష్టంగా సాకుతున్న జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. పరిశోధనల ప్రకారం జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు 190 రకాల వ్యాధులు సోకే అవకాశం ఉంది. ఆదివారం జంతువుల నుంచి మనుషులకు వచ్చే వ్యాధుల నివారణ దినం (వరల్డ్ జునోసిస్ డే) సందర్భంగా కథనం.

ఆ పేరు ఎలా వచ్చిందంటే..

పశువుల నుంచి మనుషులకు వచ్చే వ్యాధుల్లో రేబిస్ అత్యంత ప్రమాదకరమైంది. పిచ్చికుక్క కరిచిన ఓ బాలుడికి 1885 జూలై 6న లూయీ పాశ్చర్ అనే శాస్త్రవేత్త మొదటిసారిగా వ్యాధి నిరోధక టీకా ఇచ్చారు. ఇది విజయవంతమై అత్యంత ప్రాచుర్యం పొందింది. ఈ రేబిస్ టీకాను జూలై 6న కనిపెట్టడం వల్ల ప్రతి ఏటా ప్రపంచ జునోసిస్ దినోత్సవం జరుపుకొంటున్నారు.

ఖమ్మం జిల్లాలో పశుసంవర్థక శాఖ లెక్కల ప్రకారం తెల్ల పశువులు 1,21,117, నల్ల పశువులు 3,75,103, గొర్రెలు 6,67,318, మేకలు 1,90,013, పందులు 5,641, కుక్కలు 13,211, కుందేళ్లు 115, కోళ్లు 21,52,546, బాతులు 4,848 ఉన్నాయి. జిల్లాలోని పశు వైద్య శాలలు, ప్రాంతీయ, వెటర్నటీ హాస్పిటళ్లలో జూనోటిక్ వ్యాధుల నివారణకు ఉచితంగా టీకాలు వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఏ వ్యాధులు వస్తాయంటే..

పాడి పశువుల నుంచి ఆంత్రాక్స్, బ్రూసిల్లోసిస్, లిస్టిరియోసిస్, రింగ్‌వార్మ్ వ్యాధులు వస్తాయి. గొర్రెలు, మేకల నుంచి హైడాటిడోసిస్, సార్కోసిస్టిస్, సోల్మోనెల్లోసిస్, క్యూ ఫీవర్, మేంజ్ వ్యాధులు సంక్రమిస్తాయి. కుక్కల నుంచి రేబిస్, లిష్మీనియా, బద్దెపురుగుల వ్యాధి, రింగ్ వార్మ్, హైడాటిడోసిస్, మీసిల్స్, మంప్స్, మేంజ్ వ్యాధులు వస్తాయి. అలాగే పందులు, పిల్లులు, గుర్రాలు, కోళ్లు, రామచిలుకలు, కుందేళ్ల నుంచీ వివిధ వ్యాధులు సోకుతాయి.

వైద్యుల సలహాలు తప్పనిసరి

జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను జునాటిక్ డిసీజెస్ అంటారు. ఇవి వ్యాప్తి చెందకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా పశు వైద్యుల సలహాలు తీసుకోవాలి. సరైన వ్యాక్సిన్ వేయకుండా పెంపుడు జంతువులు, కుక్కలతో సన్నిహితంగా ఉండొద్దు. వ్యాధులు రాకుండా పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలి. వ్యాధులు సోకిన వాటిని మంద నుంచి వేరు చేసి చికిత్స అందించాలి. అవి ఉండే ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలి. వాటికి సన్నిహితంగా ఉండే వారు వ్యక్తిగత శుభ్రత పాటించాలి. ఇంట్లో కుక్కల పెంపకం చేపట్టిన యజమానులు చర్మ సమస్యలు వస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. పశువుల వ్యాధుల పట్ల మరిన్ని సలహాల కోసం ప్రభుత్వం 1962 టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యంగా రేబిస్ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ తమ పెంపుడు జంతువులైన కుక్కలకు టీకాలు వేయించాలి.



కొత్త వాహనాలకు రిజిస్ట్రేషన్ పీటముడి

- పది రోజులుగా ట్రాక్టర్లు, ట్రాలీలు షెడ్‌కే పరిమితం
- స్పందించని పారిశుధ్య విభాగం అధికారులు
- సీజనల్ వ్యాధుల వేళ, అందుబాటులోకి రాని నూతన వాహనాలు



పది రోజులుగా షెడ్‌కే పరిమితమైన వాహనాలు

ఖమ్మం కార్పొరేషన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): వర్షాలు పడి సీజనల్ వ్యాధులు ముసురుతున్న వేళ ఏ చిన్న పారిశుధ్య అవకాశాన్ని అయినీ సద్వినియోగం చేసుకొని ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ఖమ్మం నగర పాలక సంస్థలోని పారిశుధ్య విభాగం అధికారులపై ఉంది. అయితే 15వ ఆర్థిక సంఘం నిధులతో ఖమ్మం నగర పాలక సంస్థకు రూ.కోట్లు వ్యయం చేసి 9 ట్రాక్టర్లు కొనుగోలు చేశారు.

ఆ వాహనాలు ట్రాలీతో సహా నిర్మాణం పూర్తి చేసుకొని పది రోజుల క్రితమే ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నాయి. వాటికి వెను వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసి డివిజన్లుకు పంపాల్సిన అధికారులు కేఎంసీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్‌లో నూతన ట్రాక్టర్లు, ట్రాలీలను పార్కింగ్ చేసి ఉత్సవ విగ్రహాలుగా ఉంచారు.

ముందుకు రాని ఉద్యోగులు

ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేసే నూతన వాహనాలకు కేఎంసీతో పాటుగా ఓ ఉద్యోగి పేరుతో రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఎందుకంటే వాహనం రిజిస్ట్రేషన్ సమయంలో కేఎంసీ పేరుతో జరిగినా కూడా వేలిముద్రలు, ఫొటో వంటి సాంకేతిక అంశాలను జిల్లా రవాణా శాఖ పరిగణిస్తోంది. ఈ క్రమంలో గతంలో పనిచేసిన అసిస్టెంట్ కమిషనర్లు తమ పేర్లు, లేదా పారిశుధ్య పర్యవేక్షకులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించేవారు. అయితే ఇప్పుడు నూతనంగా వచ్చిన 9 ట్రాక్టర్ల రిజిస్ట్రేషన్లకు పారిశుధ్య విభాగంలోని అధికారులు, పర్యవేక్షకులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు ముందుకు రావటం లేదు. దీంతో వర్షాకాలం సీజన్‌లో పారిశుధ్య సేవలు అందించాల్సిన నూతన ట్రాక్టర్లు షెడ్ కే పరిమితమయ్యాయి. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య జోక్యం చేసుకొని కొత్త వాహనాలకు రిజిస్ట్రేషన్ తంతు పూర్తి చేసి డివిజన్లకు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రతీ విద్యార్థికి ఆధార్ తప్పనిసరి: డీఈవో

కొత్తగూడెం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ ఉండాలని, ఈ సంఖ్య ఉంటేనే పుస్తకాలు, ఏకరూపదుస్తులు, ఇతరత్ర సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని డీఈవో వెంకటేశ్వరచారి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా పాఠశాలల్లో చేరిన 4,369మంది విద్యార్థులకు ఆధార్ కార్డులు లేవని విద్యాశాఖ అధికారులు గుర్తించారన్నారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. విద్యార్థులకు ఆధార్‌కార్డులు మంజూరు చేయాలంటే తొలుత బర్త్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆర్డీవోలను ఆదేశించారని, విద్యాశాఖ ఇచ్చిన ఫార్మట్‌లో బర్త్ సర్టిఫికెట్ల కోసం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే విధంగా పాఠశాల కాంప్లెక్స్ స్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, దరఖాస్తు ఫారాలను స్వయంగా పాఠశాల యాజమాన్యం తహసీల్దార్ కార్యాలయంలో అందజేసి విద్యార్థులకు బర్త్ సర్టిఫికెట్లు పొందాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆధార్ కేంద్రాల్లో బర్త్ సర్టిఫికెట్లు సమర్పించి కార్డులు పొందాలని సూచించామన్నారు.



ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జీఎం శ్రీనివాస్

అశ్వాపురంలో ముగిసిన జగన్నాథ రథయాత్ర

అశ్వాపురం జూలై 5: అశ్వాపురం గౌతమీనగర్ కాలనీలో గతనెల 27న ప్రారంభమయిన జగన్నాథ రథయాత్ర శనివారం సాయంత్రం జరిగిన బహుదాయాత్రతో వైభవంగా ముగిసింది. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఉద్యోగుల కు సంబంధించిన ఉత్కల్ పథాగర్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన రథయాత్రలో భాగంగా దేవతామూర్తులు జగన్నాథస్వామి, బలభద్రస్వామి, సుభద్రాదేవి తొమ్మిది రోజుల అనంతరం మేనమామ ఇంటినుంచి పహండి గుహకు చేరటంతో రథయాత్ర ముగిసింది. ఈసందర్భంగా దేవతామూర్తులను ప్రత్యేక పల్లకీలో ఉంచి మేళతాళాలతో ఊరేగించారు. ముగింపు కార్యక్రమానికి హెవీవాటర్ ప్లాంట్ జీఎం శ్రీనివాస్ హజరై ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీహరీ.. రారేమీ?

(5వ పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు కూడా ఇంకా పరిచయం కాని పరిస్థితి. ఈ క్రమంలో నామినేటెడ్ పోస్టులపై నివేదిక విషయంలో ఆయన తీరు ఎలా ఉండబోతోందన్న ఉత్కంఠ ఆ పార్టీ నేతలు, కార్యకర్తల్లో కనిపిస్తోంది. ఇప్పటికే ఏడాదిన్నర కాలంగా జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు నామినేటెడ్ పదవులపై ఆశతో ఎదురుచూస్తున్నారు ప్రతిసారి పండగ వచ్చినా, సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లినా నామినేటెడ్ పదవులు వస్తాయని ఆశగా ఎదురు చూడడం ఆతర్వాత నిరాశ చెందడం వారికి పరిపాటిగా మారింది. మరోవైపు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల మధ్య ఐక్యత లేకపోవడంతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తూ.. కార్యకర్తలు, నాయకులకు పదవులు కల్పించే విషయంలో ఐక్యత చూపించడంలేదన్న ఆవేదన కార్యకర్తలనుంచి వినిపిస్తోంది. దీంతో పీసీసీ కూడా ఖమ్మం జిల్లా రాజకీయాల్లో వేలు పెట్టడం అంటే ప్రమాదకరమని భావించి జిల్లాలో ఎవరికి నామినేటెడ్ పదవి ఇవ్వాలో తేల్చుకోలేకపోతున్నట్టు సమాచారం. కీలకమైన భద్రాచలం దేవస్థానంతోపాటు పలు ఆలయాల కమిటీలు, ఇంకా కొన్ని మార్కెట్ కమిటీలు, ఖమ్మం సుడా కమిటీ, రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ పదవులు, డైరెక్టర్ల పదవులు కూడా నియామకం జరగాల్సి ఉంది. జిల్లాలో ఇటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కేంద్రమాజీమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి వర్గాలుగా జిల్లా కాంగ్రెస్ చీలి ఉంది. ఎవరికి వారు పదవులు విషయంలో ఆయా గ్రూపుల నుంచి గట్టి పోటీ నెలకొంది.

ఇప్పటికే కొందరికి పార్టీ పదవులు

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులకు పలువురికి పార్టీ, ప్రభుత్వ పదవులు దక్కాయి. రేణుకాచౌదరి వర్గీయులకు పార్టీ పదవులు మాత్రమే లభించగా ప్రభుత్వ నియామక పదవులు లభించలేదు. ఇక మంత్రి తుమ్మల వర్గీయులకు ఎలాంటి పదవులు దక్కలేదు. కేవలం ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాత్రమే మంత్రి తుమ్మల తన నియోజకవర్గంలో ఇచ్చుకున్నారు. ఈపరిస్థితుల నేపథ్యంలో ఇన్‌చార్జ్ మంత్రి ఇటు జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంతో పాటు ఉమ్మడిజిల్లాలో పార్టీలో పదవులు ఆశిస్తున్న వారి జాబితాలు సిద్ధం చేయాల్సి ఉంది. అర్హులకు పదవులు అందేలా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అలాగే జిల్లాలో వ్యవసాయ, విద్యా, వైద్య శాఖల సీజన్ నడుస్తున్నందున ఆయా శాఖలతోపాటు ఇరిగేషన్‌శాఖ తీరుపై సమీక్ష చేయాలి. ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో ఇప్పటి వరకు సమీక్షకు ఆయన హాజరుకాలేదు. దీంతో 'శ్రీహరీ.. రారేమీ?' అంటూ అందరూ ఎదురుచూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

వెంకటేష్ ఖని ఓసీకి త్వరలో భూమి పూజ

సింగరేణి సీఎండీ బలరాం



మాట్లాడుతున్న సీఎండీ బలరాం

రుద్రంపూర్, (సింగరేణి) జూలై 5(ఆంధ్రజ్యోతి): కొత్తగూడెం ఏరియాలోని వెంకటేష్ ఖని ఓపెన్‌కాస్టు ప్రారంభానికి ఈ నెలలోనే భూమిపూజ నిర్వహిస్తామని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం తెలిపారు. ఈ ఏడాది నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో సీఎండీ మాట్లాడుతూ వర్షాకాలంలో ఓపెన్‌కాస్టుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జూలైలో రోజుకు 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆదేశించారు. ఇల్లెందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్‌మైన్‌కు సంబంధించిన పర్యావరణ, అటవీ అనుమతుల కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. సమావేశంలో సింగరేణి డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు, డైరెక్టర్ ఎల్‌వి. సూర్యనారాయణ, కే. వెంకటేశ్వర్లు, కోల్‌మూమెంట్ ఈడీ స్వామి, ఫారెస్ట్ అడ్వజర్ మోహన్ పరిగెన్, సీపీపీ జీఎం మనోహర్‌తోపాటు పలు ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

వసతి వెతలు !

(5వ పేజీ తరువాయి)

బోరు వాడకానికి నిరాకరించడంతో తాజాగా మరో సమస్య వచ్చింది. సొంత భవనం నిర్మించడంతో పాటు సరైన వసతులు కల్పిస్తే ఇంటర్ విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఇకనైనా హాస్టల్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదివాసీ విద్యార్థినులు కోరుతున్నారు.

వార్డెన్ ఏమంటున్నారంటే ?

ఈ సమస్యలపై వార్డెన్ నరేంద్రనాయక్ వివరణ ఇస్తూ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. అద్దె సమస్య పరిష్కారమవ్వకపోవడంతో వసతిగృహాన్ని తెరవలేదన్నారు. అలాగే నీటి సమస్య కూడా ఉందన్నారు. ఒకట్రెండు రోజుల్లో అధికారులు పరిశీలించి సమస్యల్ని పరిష్కరించే అవకాశం ఉందన్నారు.



అద్దెభవనంలో ఉన్న వసతిగృహం

టోల్‌పేరుతో.. పెంచారు!

(5వ పేజీ తరువాయి)

తరగతి లోపు బాలికలు మాత్రమే అర్హులు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు కూడా ఉచిత పాసులు అందిస్తారు. అర్హులైన విద్యార్థులు పాఠశాల నుంచి బోనఫైడ్ పత్రం, ఆధార్, పాస్ ఫొటోలు తీసుకుని.. సమీప డిపోలోని బస్సు పాసు కేంద్రం వద్ద రుసుం చెల్లిస్తే ఉచిత బస్ పాసును అందిస్తారు. కాగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మీ పథకంలో బాగంగా ఉచిత ప్రయాణం అందిస్తుండటంతో చదువుకునే బాలికలకు ఎలాంటి బస్ పాస్ అవసరం లేకుండా ఉంది. కేవలం బాలురుకే ఈ బస్‌పాస్‌లు జారీ చేస్తున్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలు డీడీ చెల్లించాలి

తమ విద్యార్థులకు బస్ పాసులు మంజూరు చేయాలంటే ప్రైవేట్ విద్యాసంస్థలు ఆర్టీసీకి ఏటా డీడీ రూపంలో నగదు చెల్లించాలి. దీనికి గాను ఒక్కో విద్యాసంస్థకు ఆర్టీసీ ప్రత్యేకంగా యూజర్ నేమ్, పాస్ వర్డ్ కేటాయిస్తుంది. తమ పాఠశాలల్లోని 12 ఏళ్ల లోపు బాలురు, పదో తరగతి వరకు బాలికలు ఉచిత పాసులు పొందాలన్నా.. ప్రైవేట్ విద్యాసంస్థలు ఆర్టీసీకి నగదు చెల్లించాల్సిందే. అకౌంట్స ఆఫీసర్, టీఎస్ ఆర్టీసీ పేరిట డీడీలను తీసి సమీపంలోని డిపోల్లో అందజేయాలని అధికారులు చెబుతున్నారు. 200మందిలోపు విద్యార్థులున్న పాత, కొత్త ప్రైవేట్ పాఠశాలలు రూ.750, 500లోపు విద్యార్థులున్న పాఠశాలలు రూ.1000, 500మందిపైన విద్యార్థులున్న పాఠశాలలు రూ.1,500 చెల్లించాలి.

35కిలోమీటర్ల లోపు రాయితీ పాసులు

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని 12ఏళ్ల పైబడిన బాలురతో పాటు కళాశాలల విద్యార్థులకు ఆర్టీసీ రాయితీ బస్సు పాసులు అందిస్తుంది. 35 కిలోమీటర్ల లోపు మాత్రమే ప్రయాణించేందుకు అవకాశం ఉన్న ఈ పాసులకు కిలోమీటర్ల చొప్పున చార్జీలు వసూలు చేస్తారు. గుర్తింపు కార్డు కోసం అదనం రూ.50చెల్లించాల్సి ఉంటుంది. గతేడాది విద్యార్థులకు రాయితీ బస్సు పాసులకు కనిష్ఠంగా ఐదు కిలోమీటర్లకు నెలకు రూ.150రుసుం ఉండగా గరిష్ఠంగా 35కి.మీలకు నెలకు రూ.550గా ఆర్టీసీ నిర్ణయించింది. ప్రస్తుత ఏడాది పెంచిన బస్సుల్లో కనిష్ఠంగా రూ.225, గరిష్ఠంగా రూ.825గా నిర్ణయించారు. అదే విధంగా మూడు నెలలకోసారి జారీచేసే క్వార్టర్లీ బస్సుపాస్‌లను కూడా పెంచిన అధికారులు గతేడాది కనిష్ఠంగా రూ.400, గరిష్ఠంగా రూ.1600లే ఉండే పాసులను ఈ ఏడాది కనిష్ఠంగా రూ.600, గరిష్ఠంగా రూ.2,400కు పెంచారు.

కిలోమీటర్ల వారీగా బస్సు పాసు ఛార్జీల వివరాలు (రూ.ల్లో..)

కిలో మీటర్లు	గతేడాది నెల చార్జీ	ఈ ఏడాది పెంచిన నెలవారీ చార్జీ	గతేడాది మూడు నెలలకు	ఈ ఏడాది పెంచిన చార్జీ మూడు నెలలకు..
5	150	225	400	600
10	250	375	680	1020
15	300	450	900	1350
20	400	600	1150	1725
25	450	675	1350	2025
30	500	750	1500	2250
35	550	825	1600	2400

జమలాపురం శ్రీవారికి సర్వాంగాభిషేకం

ఎర్రుపాలెం, జూలై5 (ఆంధ్రజ్యోతి) : జమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారికి శనివారం ముత్యాల కవచాలంకారం చేశారు. ఆలయ అర్చకుడు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున పంచామృతాలు, సుగంధద్రవ్యాలతో సర్వాంగాభిషేకం నిర్వహించి ముత్యాల అలంకారంలో భక్తులకు దర్శనం కలిపించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారి ఉత్సవ మూర్తులను పల్లకీలో ఊరేగించి కళ్యాణ వేదిక వద్దకు చేర్చి నిత్యకళ్యాణం నిర్వహించారు. భక్తులు పాలు, పొంగళ్లను శ్రీవారికి నివేదించారు. శనివారం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి, సూపరింటెండెంట్ కె.విజయకుమారి, జూనియర్ అసిస్టెంట్ ఇరుకులపాటి కృష్ణప్రసాద్, అర్చకులు రాజీవ్‌శర్మ, మురళీ మోహన్‌శాస్త్రి, వెంకటేశ్వర సేవా సమితి నిర్వాహకులు, దేవాలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారి వెంకన్న పునర్నియామకం

(5వ పేజీ తరువాయి)

అప్పటి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఎఫ్‌డీవో వెంకన్న తనను సర్వీసు నుంచి తొలగించడం సరైంది కాదని తాను ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, తనను ఉద్యోగంలో కనసాగించాలని ప్రభుత్వానికి పలు దఫాలుగా విన్నవించారు. ఈ మేరకు గత 10 నెలల కాలంలో వచ్చిన ఆరోపణలు, ఆయన అపీళ్లపై విచారణ జరిపిన అటవీ శాఖ ఉన్నతాధికారులు ఆయనకు విధించిన శిక్షణ తగ్గించాలని సర్వీసులో కొనసాగించాలని అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ అటవీ శాఖ అహ్మద్ నదీమ్ ఉద్యోగం నుంచి డిస్మిస్‌కు గురైన కర్నావత్ వెంకన్నను ఉద్యోగంలో కొనసాగిస్తూ, ఖమ్మం ఎఫ్‌డీవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫలితంగా కె.వెంకన్న ఖమ్మం ఎఫ్‌డీవో శనివారం బాధ్యతలు స్వీకరించారు. అటవీ శాఖలో ఏకంగా ఉద్యోగం నుంచి తొలగించబడిన ఎఫ్‌డీవో వెంకన్న పునర్నియామకం పొందడం అటవీ శాఖలో సంచలనంగా మారింది.

ఇందిరమ్మ ఇళ్ల కోసం ధర్నా



మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రెండోవార్డు పేదలు

వైరా, జూలై 5 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ రెండోవార్డుకు చెందిన పలువురు పేద మహిళలు ఇందిరమ్మ ఇళ్ల కోసం శనివారం మునిసిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అర్హత కలిగిన తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయకుండా వివక్షత చూపారని ఆరోపించారు. వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి మునిసిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. బత్తుల వెంకటేశ్వర్లు, మంజుల, వెంకటరమణ, రజిని, అశ్విని, ఉష, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఆర్ఎంపీ కుటుంబానికి ఆర్థిక చేయూత

కల్లూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి) మండలంలోని యర్రబోయినపల్లి గ్రామంలో తమ సహచర ఆర్ఎంపీ కుటుంబానికి మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం తరుపున శనివారం రూ. 51 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. మండలంలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ సిహెచ్ చంద్రశేఖర్ కుమారుడు సింధూర్ ఇటీవల రైల్వే ప్రమాదంలో మృతి చెందాడు. సదరు కుటుంబానికి చేయూతనిచ్చే క్రమంలో మండల పరిధిలోని గ్రామీణ వైద్యులంత ముందుకు వచ్చి పై విధంగా సేకరించన నగదును చంద్రశేఖర్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సహాయక సంక్షేమ సంఘం అధ్యక్షుడు కురపాటి వెంకటరాజు, కార్యదర్శి ఐ పూర్ణనందం, సభ్యులు ఎస్‌కె మాలిక్, ఏజె రామారావు, నరిసింహారావు, పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బాగం ఫౌండేషన్ సాయం

బోనకల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు మందా వెంకటేశ్వర్లు ప్రమాదవశాతు తాటిచెట్టుపై నుంచి కిందపడి మృతి చెందాడు. కడు పేదరిక నేపథ్యం కావడంతో అతడి కుటుంబానికి బాగం సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు రాకేష్ శనివారం రూ. 5వేల నగదు సాయం అందించారు. మృతుడి పిల్లల చదువుకు సంబంధించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాగం సేవా ఫౌండేషన్ సభ్యుడు రాధాకృష్ణ పాల్గొన్నారు.





నమో నారసింహా..

- ఖమ్మంలో కన్నుల పండువగా గిరిప్రదక్షిణ
- కోలాహలంగా స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం
- వేలాదిగా హాజరైన భక్తులు

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై5 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి (గుట్ట) ఆలయంలో భక్తుల కోలాహలం నెలకొంది. శనివారం గిరిప్రదిక్షణ జరపటంతో భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ప్రతీనెల స్వామి వారి జన్మ నక్షత్రం రోజన స్తంభాద్రి గిరిప్రదిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో, అర్చక బృందం తెలిపింది. ప్రదిక్షణ చేయటం వలన మోక్షం కలుగుతుందని, పునర్జన్మ నుంచి విముక్తి కలుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఫిబ్రవరి 18న మొట్టమొదటిసారి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తుల నుంచి అనూహ్య స్పందన రావటంతో ప్రతీనెల స్వామి వారి జన్మనక్షత్రం రోజున ఈవేడుక నిర్వహిస్తున్నారు. శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని ప్రత్యేక పల్లకిలో గిరిప్రదిక్షణలో ఊరేగించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, రామకృష్ణా చార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, దేవాదాయ శాఖ అధికారులు, భక్తబృందాల ఆధ్వర్యంలో స్వామి వారి గిరి ప్రదిక్షణ సాగింది. గిరి ప్రదక్షణ నిర్వహించిన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమై ఈ వేడుక రాత్రి 8 గంటల వరకు నిర్వహించారు. కొండచుట్టూ జయకేతనాలతో స్వామి నామకీర్తనల నడుమ భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. గిరిప్రదక్షణ సుమారు రెండుకిలోమీటర్ల వరకు ఉండటంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఆలయంనుంచి గిరిప్రదక్షణ ప్రారంభమై గుట్ట చుట్టూ తిరుగుతూ గుట్టపైకి గిరి ప్రదక్షణ నిర్వహించారు. అనంతరం కొండపై ప్రత్యేక వేదికపై అర్చకులు స్వాతి నక్షత్ర జ్యోతిని వెలిగించారు. భక్తులు దివ్యజ్యోతి దర్శనం చేసుకున్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

నేడు తొలి ఏకాదశి

- ప్రారంభంకానున్న చతుర్మాస దీక్షలు
- వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశితో హిందువుల పండుగలు మొదలవుతాయి.ఈపండుగతోనే హిందువుల పర్వదినాలు మొదలవుతాయి. వరుసగా వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండుగలు వస్తాయి. ఏడాదిలో 24 ఏకాదశులు వస్తాయి. వీటిలో ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలిఏకాదశిగా పిలుస్తారు. పురాణాల ప్రకారం.. శ్రీమహా విష్ణువు క్షీరసాగరంలో శేష తల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడని, అక్టోబరు లేదా నవంబరు నెలల్లో వచ్చే ప్రబోధిని ఏకాదశిన తిరిగి మేల్కొంటాడని, అందుకే ఈనాలుగు నెలలను చతుర్మాసాలుగా వ్యవహరిస్తారని పండితులు చెబుతున్నారు. తొలిఏకాదశి నుంచి నాలుగు నెలల పాటు కొందరు చాతుర్మాస దీక్షను ఆచరిస్తారు.

ఇటు పూజ.. అటు ఆరోగ్యం..

ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. ఈ కాలంలో వాతావరణంలో మార్పులు అధికంగా సంభవిస్తాయి. అందుకే ఈకాలంలో ఆరోగ్య పరిరక్షణ నియమాలు ఆచరించాలి. తొలిఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్యపరంగా కూడా మేలు చేస్తుంది. ఏకాదశి పర్వదినాన ఉపవాసం ఉండాలి. రాత్రంతా జాగరణ చేయాలి. ఈ సమయంలో విష్ణు సహస్ర నామపారాయణం, విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం లాంటివి చేయాలి. మరుసటి రోజైన ద్వాదశి రోజున సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. తొలి ఏకాదశి రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని కొందరు పండితులు చెబుతారు.



పేలాల పిండి వెనుక ఆరోగ్య రహస్యం

తొలిఏకాదశి రోజున పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి. అంతేకాకుండా మనకు జన్మనిచ్చిన పూర్వీకులను పండుగ రోజున గుర్తు చేసుకోవడం మన బాధ్యత. వాతావరణ పరిస్థితుల్లో మార్పు వచ్చే కాలం కాబట్టి మన శరీరం ఆరోగ్యపరంగా అనేక మార్పులకు లోనవుతుంది. గ్రీష్మరుతువు ముగిసిన తర్వాత వర్షరుతువు ప్రారంభమయ్యే కాలంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈసమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలుగజేస్తుంది.అందుకే ఈ రోజున ఆలయాలు, ఇళ్లల్లో పేలాల పిండిని ప్రసాదంగా పంచుతారు.

ఆలయాలు ముస్తాబు

నగరంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కమాన్‌బజార్ వెంకటేశ్వరస్వామి ఆలయం, ఇందిరానగర్ పర్ణశాల రామాలయం,బాలాజీనగర్‌లోని అభయవెంకటేశ్వర స్వామి ఆలయం, రామాలయం,గుంటుమల్లన స్వామి ఆలయం, బ్రాహ్మణ బజారు శివాలయంతోపాటు పలు ఆలయాల్లో సౌకర్యాలు కల్పించారు.

నేడు ముదిగొండలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

ముదిగొండ,జూలై5(ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు తెలిపారు. మండలంలోని బాణాపురం, ముదిగొండ, వెంకటాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు.

కొత్తగూడెంలో నేడు మంత్రి పొంగులేటి పర్యటన

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జూలై5(ఆంధ్రజ్యోతి):రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భద్రాద్రి జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. ముందుగా కొత్తగూడెంలో కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీతో పాటు రుద్రంపూర్ ప్రాంతంలోనిఎస్‌ఆర్టీ, మాయాబజార్, వనమాకాలనీ, ధన్బాద్, నిర్వాసితులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేయనున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతారాంపురం, చింతలపెంటిగూడెంలోని హైలెవెల్‌బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

మోదీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర

జూలూరుపాడు, జూలై5(ఆంధ్రజ్యోతి):ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలని ఏఐవైఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర ఆరోపించారు. శనివారం జూలూరుపాడులోని ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో సంఘం నాయకుడు ఎస్‌కె.నాగుల్‌మీరా అధ్యక్షతన ఏఐవైఎఫ్ జిల్లా రెండోమహాసభలో మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు వలిఉల్లా ఖాద్రి జెండాను ఆవిష్కరించారు. మోదీ మాటలన్నీ నీటిమూటలే అని పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజలాన్ని ప్రోత్సహిస్తూ మతోన్మాదం, కాషాయికరణను బీజేపీ ప్రభుత్వం పెంచి పోషిస్తుందని అన్నారు. సంఘం రాష్ట్రఅధ్యక్షుడు వలిఉల్లా ఖాద్రి మాట్లాడుతూ యువత సంక్షేమాన్ని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని ఆరోపించారు. మోదీ దేశ సమాఖ్యతను దెబ్బతీసే విధానాలను అవలంబించటం తగదన్నారు.నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసభలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయకార్యదర్శి రామకృష్ణ, నాయకులు ఎస్‌కె.



మాట్లాడుతున్న ధర్మేంద్ర

చాంద్‌పాషా, ఎనుముల సాయి, ఎస్‌కె.ఫహీం, హరీష్, సతీష్, సురేంద్రపాల్, జాకీర్, గిరిప్రసాద్, రణధీర్, వెంకటేష్, నవీన్ పాల్గొన్నారు.

సమ్మెలో అన్నివర్గాలు భాగస్వాములు కావాలి

రాష్ట్ర ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకుడు తమ్మినేని

కొత్తగూడెం, జూలై5 (ఆంధ్రజ్యోతి):ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకుడు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. దేశంలోని 44కోట్ల మంది కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆరోపించారు. శనివారం మంచికంటిభవన్‌లో ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా సదస్సు లో మాట్లాడారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఉపాధిహామీ చట్టం రక్షణకు, మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు, కాంట్రాక్టు కార్మికులంతా సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏజే. రమేష్, మధు, రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అన్నవరపు కనకయ్య, లిక్కి బాలరాజు, భూక్య రమేష్, సత్యనారాయణ,బ్రహ్మాచారి, పుల్లయ్య, లక్ష్మి జ్యోతి, కొండపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీరభద్రం

అసైయ్‌దుల్లా హారతి..

- నేడు మొహర్రం
- పది రోజులుగా పీర్ల సావిడిల వద్ద ప్రత్యేక పూజలు

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై 5(ఆంధ్రజ్యోతి): ముస్లింలు జరుపుకునే ప్రధాన పర్వదినాలో మొహర్రం పండుగ ఒకటి. హస్సేన్, హుస్సేన్‌ల స్మారకార్థం నిర్వహించే పండుగే ఈ మొహరం. జిల్లాలో అధికంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ పండుగను జరుపుకుంటారు. కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలు పండుగలో పాల్గొంటారు. పది రోజులుగా పీర్ల సావిడిల వద్ద రాత్రిపూట ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆఖరురోజు ఆదివారం పీర్లను ఊరేగిస్తారు. పీరీలను మసీదు నుంచి నిప్పులగుండాన్ని ఏర్పాటు చేసి హసయ్‌దులా అంటూ వారి త్యాగాలను స్మరిస్తూ నిప్పుల గుండం చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతుంటారు. రంజాన్ ఉపవాసాలు తరువాత అంతటి నియమనిష్టలు కఠినమైన ప్రాధాన్యత కలిగిన ఉపవాసాలుగా మొహరం 7వ రోజు, 9వ రోజు ఉపవాసం ఉంటారు.

కోలాహలంగా ఊరేగింపు

మొహర్రం సందర్భంగా 9రోజులుగా పూజలు అందుకున్న పీర్లను 10వ రోజు ఊరేగింపుగా బయలుదేరుతారు. ఈ ఊరేగింపులు పిల్లలు, పెద్దలు, యువత అధిక సంఖ్యలో హాజరవుతారు. కులమతాలకు అతీతంగా పీరీలు ఇంటి ముందుకు వచ్చినప్పుడు నీళ్లారపోసి కానుకలు అందిస్తారు. మతపెద్ద విభూది పెడుతూ చిన్నారులతో కలిసి పీరీలను ఎత్తుకోని ఎగురుతూ రాత్రివరకు ఊరేగింపు నిర్వహిస్తారు. గతంలో ప్రతీ గ్రామంలో మొహరం పండుగ నిర్వహించేవారు. ప్రస్తుతం చాలా గ్రామాల్లో నిర్వహించటం లేదు. నేటిచిన్నారులకు మొహరం అంటే ఏమిటో తెలియని పరిస్థితికి వచ్చింది. రానురాను సంప్రదాయ పండుగలను సైతం నేటి యువతకు వివరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.



బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

- సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిలవ్వడంతో మనస్తాపం
- ముదిగొండ మండలం వనంవారికిష్టాపురంలో ఘటన

ముదిగొండ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): బీటెక్ సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్‌అయ్యానన్న మనస్తాపంతో ఓ విద్యార్థి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ముదిగొండ మండలం వనంవారి క్రిష్టాపురంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ముదిగొండ మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన ఇండేమందల యశ్వంత్(19) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ ఫస్టియర్ పూర్తిచేశాడు. మొదటి సెమిస్టర్‌లో మూడు సబ్జెక్టులు ఫెయిల్ అయిన యశ్వంత్.. రెండో సెమిస్టర్ పరీక్షలు, మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ రాశాడు. అయినా మొదటి సెమిస్టర్‌లో ఫెయిలైన సబ్జెక్టుల్లో మళ్లీ ఫెయిల్ కావడం, రెండో సెమిస్టర్‌లోనూ కొన్ని సబ్జెక్టులు ఫెయిలయ్యాడు. తాను ఫెయిలైన విషయం తల్లిదండ్రులకు ఎలా చెప్పాలో అర్థంకాక మనోవేదనకు గురైన యశ్వంత్ కొద్దిరోజులుగా పక్కనే ఉన్న వనంవారి క్రిష్టాపురం గ్రామంలోని తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి బయటకు వెళ్తున్నానని చెప్పి ద్విచక్రవాహనంపై ఊరు సమీపంలోని బావి వద్దకు చేరుకుని అందులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంతసేపటికి యశ్వంత్ ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతకగా వ్యవసాయ బావి వద్ద ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్, చెప్పులు కన్పించడంతో స్థానికులు బావిలో వెతికారు. అర్ధరాత్రి కావడంతో మృతదేహం దొరకలేదు. చివరకు శనివారం ఉదయం మృతదేహం లభ్యం కాగా పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యశ్వంత్ తండ్రి పుల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. భవిష్యత్‌లో తమకు ఆసరాగా ఉంటాడనుకున్న కుమారుడు ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



యశ్వంత్(ఫైల్)

సింగరేణి మెడికల్ బోర్డు అక్రమాలపై

విజిలెన్స్ రహస్య విచారణ?

- ఇద్దరు సెక్యూరిటీ గార్డుల సెల్‌ఫోన్ల నుంచి వివరాల సేకరణ

ఇల్లెందు టౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కారుణ్య నియామకాల్లో జరిగిన అవినీతి అక్రమాలపై ఓ వైపు సింగరేణి విజిలెన్స్ మరో వైపు ఏసీబీ అధికారులు రహస్య విచారణ చేపట్టారు. మెడికల్‌బోర్డు అధికారి పదవీ విరమణ పొందిన అనంతరం జరుగుతున్న విచారణలో భాగంగా ఇల్లెందు ఏరియాలోని సెక్యూరిటి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సింగరేణి సెక్యూరిటి గార్డులను గత సోమవారం విజిలెన్స్ అధికారులు విచారణ చేశారు. విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సెక్యూరిటీ గార్డుల సెల్‌ఫోన్లను తీసుకుని అందులో ఉన్న వాట్సాప్‌చాటింగ్ వివరాలను సేకరించారు. మెడికల్ బోర్డు రిటైర్డ్ అధికారితో ఇల్లెందు సెక్యూరిటి ఉద్యోగి వాట్సాప్‌లో చాటింగ్ చేసినట్లుగా నిర్ధారణ అయినట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారం జరిగిన ఈ రహస్య విచారణ అంశాలు శనివారం బయటకు రావడంతో సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కొంతమంది మెడికల్ బోర్డు పైరవీకారుల్లో అలజడి రేగుతోంది. ప్రస్తుతం సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న చోటామోటా నేతలతోపాటు పదవీ విరమణ పొందిన వారిలో కూడ భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. విజిలెన్స్ విచారణ సందర్భంలో సెక్యూరిటి ఉద్యోగి తనను సింగరేణి విజిలెన్స్ అధికారులు అకారణంగా విచారణ చేసి విధులకు ఆటంకం కలిగించారని సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని అందులోని వివరాలు తీసుకోవడం సరైంది కాదంటూ వారిపై కేసు నమోదు చేయాలని ఇల్లెందు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రెండు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇల్లెందు ఎస్ఐ శ్రీనివాసరెడ్డి విచారణ చేపట్టారు. అయితే మెడికల్‌బోర్డులో జరుగుతున్న అక్రమాలపై ఏసీబీ సైతం విచారణ చేస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది.

గోదావరిలో దూకేందుకు వృద్ధురాలి ప్రయత్నం

కాపాడిన గజ ఈతగాళ్లు

భద్రాచలం, జూలై 5 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని గోదావరి నదీ తీరంలో ఉన్న సీడబ్ల్యూసీ బోటు వద్ద సమీపంలో గోదావరిలో దూకేందుకు వచ్చిన వృద్ధురాలిని స్థానిక గజ ఈతగాళ్ల బృందం కాపాడింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన లక్ష్మి శనివారం గోదావరి తీరం వద్దకు చేరుకుని గోదావరిలో దూకేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ఆ ప్రయత్నంను అడ్డుకున్న గజ ఈతగాళ్లు ఆమెకు ధైర్యం చెప్పి చేతి ఖర్చులకు డబ్బులిచ్చి పంపించారు. తన కుమారుడు ఇటీవల మృతి చెందారని, అలాగే కూతురు భద్రాచలంలోనే ఉంటుందని తమతో చెప్పినట్లు గజ ఈతగాడు ప్రసాద్ తెలిపారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న గజ ఈతగాడు ప్రసాద్

భూ వివాదంలో పోలీసుల జోక్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

- పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేసిన రైతు
- ఎవరినీ బెదిరించలేదు: ఎస్ఐ సోమేశ్వర్

ఆళ్లపల్లి, జూలై 5(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ కోర్టులో ఉన్న భూ వివాదంపై ఆళ్లపల్లి పోలీసులు జోక్యం చేసుకుని తమను తరుచు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆళ్లపల్లి మండలం తీర్లాపురం గ్రామానికి చెందిన కుంజా అనసూయ కుమారుడు కుంజా వెంకటేశ్వర్లు శనివారం కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు ఫిర్యాదు చేశాడు. బాధిత రైతు వెంకటేశ్వర్లు వివరాల ప్రకారం తీర్లాపూరం గ్రామానికి చెందిన అనసూయకు అనంతోగు రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 212/2 నందు 9 ఎకరాల్లో భూమి ఉంది. కాగా ఆ భూమి కొంత కాలంగా కోర్టులో కేసు నడుస్తున్నప్పటికి. ఇటీవలే ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు ఆళ్లపల్లి పోలీసులు అనసూయ కుటుంబాన్ని స్టేషన్‌కి రావాలని తెలపడంతో రైతు స్టేషన్‌కు వచ్చి భూమి పూర్తి వివరాలు తెలిపారు. అయినా పోలీసులు నిత్యం ఫోన్ చేసి స్టేషన్‌కు రావాలని, బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యవసాయ పనుల కాలంలో పోలీసుల ఫోన్లతో ఇబ్బందులు పడుతున్నామని, మా అమ్మ కూడా మానసికంగా కుంగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా పోలీసుల నుంచి రక్షణ కల్పించాలని వెంకటేశ్వర్లు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. ఈ విషయమై ఆళ్లపల్లి ఎస్ఐ సోమేశ్వర్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా ఓ రైతు ఫిర్యాదు మేరకు సమస్యను తెలుసుకునేందుకు కుంజా అనసూయ అనే రైతు కుటుంబాన్ని స్టేషన్‌కు రమ్మన్న ఉద్దేశపూర్వకంగా కాదు, ఐనా ఆ రైతు స్టేషన్‌కు రాలేదని తెలిపారు.

నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

- పరారీలో మరో ముగ్గురు నిందితులు

తల్లాడ, జూలై 5(ఆంధ్రజ్యోతి): రైతులకు నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను శనివారం ఖమ్మం జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం కాచారం గ్రామానికి చెందిన బ్రహ్మజీ ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కుదుప గ్రామానికి చెందిన బలగాని గోపి, కె. పర్వ గ్రామానికి చెందిన మంగరాజు గోపి, తల్లాడ మండలం మిట్టపల్లికి చెందిన గంధం కోటేశ్వరరావు, జంగా గోపాల్‌రెడ్డి, పోట్రు శ్రీనులు ముఠాగా ఏర్పడి నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నారు. మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి ఈ ముఠా సభ్యులు నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తుండగా తల్లాడ మండల వ్యవసాయాధికారి ఎండీ. తాజుద్దీన్, ఎస్ఐ వెంకటకృష్ణ కలిసి దాడిచేసి పట్టుకున్నారు.

వారి నుంచి రూ.12వేల విలువైన నాలుగు కిలోల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకుని మంగరాజు గోపి, బలగాని గోపి, గంధం కోటేశ్వరరావులను అరెస్టు చేశారు. బ్రహ్మజీ, గోపాలరెడ్డి, శ్రీను పరారీలో ఉన్నట్టు తల్లాడ ఎస్ఐ తెలిపారు.

రామాలయ హుండీ చోరీ

మధిర రూరల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం దేశినేనిపాలెం గ్రామంలో రామాలయం ప్రాంగణంలో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం వద్ద హుండీని దొంగలు ఎత్తుకెళ్లారు. గ్రామస్థులు తెలిపిన వివరాలు.. శనివారం తెల్లవారుజామున మూడుగంటల సమయంలో గుర్తుతెలియని దొంగలు ఆలయం వద్దకు ప్రవేశించి హుండీని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఆతర్వాత ఆలయ గేట్ల తాళాలను పగులగొట్టేందుకు దొంగలు ప్రయత్నించగా చుట్టుపక్కల వారు చూసి కేకలు వేయడంతో పరారయ్యారు. గ్రామస్థులు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ముదిగొండ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం సాయంత్రం ముదిగొండలో చోటు చేసుకుంది. ముదిగొండ గ్రామానికి చెందిన కమర్తపు సత్యనారాయణ సెంటర్ నుంచి ఇంటికి వెళ్తుండగా ఓ గుర్తుతెలియని ద్విచక్రవాహనం ఢీకొనడంతో సత్యనారాయణకు తీవ్రగాయాలయ్యాయి. సత్యనారాయణను స్థానికులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

అనారోగ్యంతో మునిసిపల్ కాంట్రాక్టర్ మనోహర్ మృతి

- నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు

పాల్వంచ టౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కాంట్రాక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పైడిపల్లి మనోహర్ (58) అనారోగ్యంతో శనివారం స్వగృహం గట్టాయిగూడెంలో మృతి చెందారు. గట్టాయిగూడెంలోని ఆయన స్వగృహంలో ఆయన భౌతికకాయాన్ని పలు పార్టీల నాయకులు సందర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మనోహర్ మునిసిపల్ సీనియర్ కాంట్రాక్టర్‌గా, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు.కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు ఆయన భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణ, బీజేపీ నాయకులు పొనిశెట్టి వంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, సీపీఎం జిల్లా, పట్టణ నాయకులతో పాటు పలు పార్టీల నాయకులు, మునిసిపల్ కాంట్రాక్టర్లు, పలు ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు (ఇన్‌సెట్‌లో) మనోహర్ (ఫైల్)



ఇద్దరు వార్డు ఆఫీసర్లకు ఆర్ఐలుగా బాధ్యతలు

ఖమ్మంకార్పొరేషన్, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఖమ్మంనగర పాలక సంస్థలో విజిలెన్స్ విచారణలు ఎదుర్కొంటూ తరుచూ వివాదాలు లేపుతున్న రెవెన్యూ విభాగంలో పరిపాలన పరమైన మార్పులు చేశారు. ఈ మేరకు కమిషనర్ అభిషేక్ అగస్త్య నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా బాధ్యతలు నిర్వహించిన జ్యోతి, రాంబాయిలకు కేఎంసీలోని వేర్వేరు విభాగాలను కేటాయించారు. వారి స్థానంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా వార్డు ఆఫీసర్లు జువ్వెనబోయిన నాగరాజు, గుగులత్ రవీందర్‌కు బాధ్యతలు కేటాయించారు. నాగరాజుకు 6, 7, 9, 10, 11లో కొంత పరిధిలోని రెవెన్యూ డివిజన్లు కేటాయించారు రవీందర్‌కు 13, 14, 16, 17, 18, 19, 20 వరకు రెవెన్యూ డివిజన్లు కేటాయించారు.

బాధ్యతలు స్వీకరించిన డీసీఈబీ సెక్రటరీ

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై 5(ఆంధ్రజ్యోతి): డీసీఈబీ(డిస్ట్రిక్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్) సెక్రటరీగా నాగులవంచ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనపర్తి. వెంకటేశ్వర్లు శుక్రవారం నియమితులవటం తెలిసిందే.. కాగా శనివారం నగరంలోని రోటరీనగర్ ప్రభుత్వ పాఠశాలలోని డీసీఈబీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన తోపాటు 10 మంది సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.

సమగ్ర కుటుంబ సర్వే పైకం చెల్లించాలి

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై5 (ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు హాజరు ధ్రు పత్రాలు మంజూరు చేయాలని, సర్వేపైకం చెల్లించాలని కోరుతూ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మునిసిపల్ ఉప కమిషనర్ అనిల్‌కుమార్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్వే చేసి 7నెలలు అయినా ఈ రోజు వరకు అటెండెన్స్ సర్టిఫికెట్లు మంజూరు కాలేదని, సర్వే పైకం చెల్లించకపోవటం బాధాకరం అన్నారు. వెంటనే సర్వే పైకం, అటెండెన్స్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రాంబాబు, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటా

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి

ఖమ్మంరూరల్,జూలై5(ఆంధ్రజ్యోతి): టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు సానబోయిన శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి అండగా ఉంటానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని నాయుడుపేటకు చెందిన శ్రీనివాస్‌గౌడ్ రెండు రోజులక్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి శనివారం వారి ఇంటికి వెల్లి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.శ్రీనివాస్ ప్రజలకు సేవలను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్

ఖమ్మంరూరల్, జూలై 5(ఆంధ్రజ్యోతి): రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పిల్లి. రాంప్రసాద్ ప్రజలకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వర్షాలు అధికంగా ఉంటాయన్నారు. కావునా ప్రజలు పిల్లలను మున్నేరు వాగు, చెరువులు, వర్షాధార బావులు, వర్షాలు వచ్చినప్పుడు వాగులు దాటడం, వాగులు, చెరువుల దగ్గర సెల్ఫీలు దిగడం, చేపలు పట్టడం వంటికి వెల్లకుండా చూడాలన్నారు. అదేవిదంగా పశువులను చెరువులు, వాగుల దగ్గరికి పంపడం వంటివి చేయవద్దన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

కాంగ్రెస్ నాయకుడు తమ్మినేని నవీన్



హాజరైన కార్యకర్తలు, మాట్లాడుతున్న తమ్మినేని నవీన్

ఖమ్మంరూరల్, జూలై5(ఆంధ్రజ్యోతి): ఏదులాపురం మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆపార్టీ జిల్లా నాయకుడు తమ్మినేని నవీన్ అన్నారు. తెల్దారుపల్లిలో శనివారం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ 18నెలల్లోనే తెల్దారుపల్లి గ్రామంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్వహించిందన్నారు. తెల్దారుపల్లిలో 14, 15, 16 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీమెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా నాయకులు

ఖమ్మం మార్కెట్, జూలై 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావును శనివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా నాయకులు హైదరాబాద్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సన్నె ఉదయ్‌ప్రతాప్, నున్నా రవికుమార్, గంట్యాల విద్యాసాగర్, మందడపు సుబ్బారావు, నెల్లూరి బెనర్జీ తదితరులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లించాలి

ఖమ్మంకలెక్టరేట్, జూలై5 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణచేసిన పెన్షనర్లకు చెల్లించాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు.శనివారం స్థానిక కృషిభవన్‌లో జరిగిన పెన్షనర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాయలరవికుమార్, భాస్కరాచారి,పి. వీరభద్రరావు, మేరి ఏసుపాదం, పీవీఆర్కేప్రసాద్, లక్ష్మీ సుజాత, అంజలి, వెంకటేశ్వర్లు, హుస్సేన్, రవీంద్ర, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ రోబోట్ మిషన్ ప్రారంభం

ఖమ్మంస్పోర్ట్స్, జూలై 5(ఆంధ్రజ్యోతి): నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలోని టీటీ ప్రాంగణంలో శనివారం అధునాతన టేబుల్ టెన్నిస్ రోబోట్ మిషన్‌ను డీవైఎస్‌వో సునిల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ మిషన్ ద్వారా క్రీడాకారులు అడ్వాన్స్ స్కిల్స్ నేర్చుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ పరికరం ఒక నిమిషానికి 120బంతులు విడుదల చేస్తుందని తద్వారా క్రీడాకారులు తర్ఫీదు పొందేందుకు ఎంతోఉపయోగమన్నారు. స్టేడియంలోని క్రీడాకారుల సౌకర్యార్థం రూ.లక్ష విలువ గల రోబోట్ మిషన్‌ను వితరణ చేసిన దాతలు పర్సా ఆదిత్య, వోలేటి శ్రీరామ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని ఆనంద్, సెక్రెటరీ, కోచ్ ఓలేటి సాంబమూర్తి, బాధ్యులు డాక్టర్ శశికుమార్, ఉప్పల్‌రెడ్డి, సాయిశివ, మజహార్ తదితరులు ఉన్నారు.

కనీస పెన్షన్ నెలకు రూ.9వేలు ఇవ్వాలి

టీపారా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కళ్యాణం, గోపిచంద్

ఖమ్మం సంక్షేమ విభాగం, జూలై 5(ఆంధ్రజ్యోతి): ఈపీఎఫ్ పెన్షన్‌ను నెలకు కనీసం రూ.9వేలకు పెంచాలని తెలంగాణ ఆల్ పెన్సనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ గోపిచంద్, కళ్యాణం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంలోని మంచికంటి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 1995లో రూపొందించిన ఈపీఎస్ పెన్షన్‌లో మార్పులు తీసుకరావాలని డిమాండ్ చేశారు. నెలకు రూ.1వెయ్యి పెన్షన్ తీసుకునే వారికి ప్రభుత్వ ఆసరా లబ్ధిదారుల కంటే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు.సంఘం నాయకులు తాళ్లూరి విష్ణు, మందుల ముత్తయ్య, ఏటుకూరి రామారావు, ఎం గణపతి, వీ అంజయ్య పాల్గొన్నారు.

ఏంది.. ఈ ఊదుడేందీ?

- నడిరోడ్డులో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు
- ట్రాఫిక్ జామ్‌తో వాహనహదారుల ఇబ్బందులు
- వైన్‌షాపు పక్కనే తిష్టవేసి మరీ పోలీసుల విధులు

ఖమ్మంక్రైం, జూలై5(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన అధికారులే.. ట్రాఫిక్ కలగజేశారు. తనిఖీల పేరుతో నడిరోడ్డుపై వాహనాలకు అడ్డంగా వెళుతూ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారు. ఈ ఘటన నగరంలోని ఖానాపురం కాలవ సమీపంలో ఉన్న ఓ వైన్‌షాపుకు కేవలం పదిమీటర్ల దూరంలోనే శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో జరిగింది. విద్యార్థులు, ఉద్యోగులు ఇంటికి వెళ్లే సమయం కావటంతో ట్రాఫిక్ రద్దీగా ఉంది. ఈక్రమంలో పోలీసులు రోడ్డుకు అడ్డంగా వెళుతూ స్పీడ్‌లో వెళుతున్న వాహనాలను అడ్డగించి తనిఖీలు చేశారు. గతంలో కూడా నడిరోడ్డుపై ద్విచక్రవాహనాలు ఆపుతూ తాళాలను లాక్కున్న ఘటనలు సైతం ఖమ్మంలో ఎన్నో జరిగాయి. అయినా ఉన్నతాధికారులకు సమాచారం ఉన్నప్పటికీ వాహనదారుల ఇబ్బందులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖానాపురంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించిన తీరు వాహనదారులకు ఇబ్బందులకు గురిచేసేలా కనిపిస్తుంది. ఖమ్మంలో అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్నా కేవలం తనిఖీల్లో మాత్రమే పోలీసులు దృష్టిపెడుతున్నారని, ప్రచారం జరుగుతుంది.

వైన్‌షాపు పక్కనే తనిఖీలు

మందుబాబులు వైన్‌షాపులో మద్యం తాగి బయటకువచ్చిన తర్వాత తవైన్‌షాపుకు కేవలం పది మీటర్ల దూరంలోనే తనిఖీ చేయడం వాహనదారులకు ఇబ్బంది పెట్టడంతో పలు ఆరోపణలకు దారితీస్తుంది. వైన్‌షాపు సమీపంలో కొంత మేర తనిఖీలు నిర్వహించడానికి అనుమతి లేనప్పటికీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. కొన్ని మద్యంషాపుల సమీపంలో ఇలాత నిఖీలు నిర్వహించడంపై అనేకరకాలుగా ఆరోపణలు వస్తున్నాయి. గతంలో రాపర్తినగర్ సమీపంలో ఉన్న రెండువైన్‌షాపుల వద్ద డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు పెట్టి వాహనదారులను ఇబ్బందులకు గురిచేశారని స్థానికులు అంటున్నారు.



ఖానాపురంలో నడిరోడ్డుపై తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

అధికారి సమక్షంలోనే తనిఖీలు?

ఎస్ఐస్థాయి నుంచి పైఅధికారుల ఆధ్వర్యంలో మాత్రమే తనిఖీలు నిర్వహించాలని నిబంధనలున్నా ఖమ్మంలో మాత్రం అలా అమలు కావడంలేదని తలుస్తోంది. గతంలో ట్రాఫిక్ విభాగంలో కానిస్టేబుల్‌గా పని చేసి ఉద్యోగోన్నతిలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అధికారి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలుస్తోంది. నడిరోడ్డుపై వాహనాలు ఆపాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు అధికారి గతంలో కూడా పలువురు వాహనదారులను ఇబ్బందులు పెట్టినట్టు ఆరోపణలున్నాయి. అయినా కూడా సదరు ఏఎస్ఐ స్థాయి అధికారికి వాహనాల తనిఖీలు బాధ్యతలు అప్పగించడంతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ట్రాఫిక్ విభాగంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన గీతాంజలి విద్యార్థి



ఖమ్మంఖానాపురంహవేలి జూలై 5 (ఆంధ్రజ్యోతి): నగరం శ్రీనివాసనగర్‌లోని గీతాంజలి పాఠశాల విద్యార్థిని డి.బిందుప్రియ బాసర ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించింది. శుక్రవారం ప్రకటించి ఆర్జీయుకేటీ ఫలితాల్లో ఆమె ఎంపికైంది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులో భాగంగా పీయూసీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు పదోతరగతి మార్కుల ఆధారంగా ఎంపిక చేశారు. ఏప్రిల్‌లో ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో బిందుప్రియ 590 మార్కులు సాధించింది. బాసర ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించినందుకు గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ టి.వి.అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

మున్నేరు పాత వంతెనపై ద్విచక్ర వాహనాలకే అనుమతి

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ



ఖమ్మంక్రైమ్, జూలై5(ఆంధ్రజ్యోతి): ఖమ్మంనగరంలోని కాల్వోడ్డు మున్నేరు పాతవంతనపై నుంచి ద్విచక్ర వాహనాలకు మాత్రమే రాకపోకలకు అనుతిస్తున్నామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బెల్లం. సత్యనారాయణ తెలిపారు. వంతెన కింద చప్టా రోడ్డుపై జరుగుతున్న మరమ్మతుల అనంతరం తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరిస్తామని చెప్పారు. అప్పటి వరకు ఇతర వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు.

రుద్రాక్ష ప్రదర్శన రేపటితో ముగింపు



ఖమ్మంఖానాపురంహవేలి జూలై 5(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరం బైపాస్‌రోడ్‌లోని ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్లో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నేపాల్ రుద్రాక్షల ప్రదర్శన ఈనెల 7న ముగియనున్నదని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏకముఖ రుద్రాక్ష నుంచి 21 ముఖముల రుద్రాక్షల వరకు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకుడు ఓంశ్రీ నేపాల్ రుద్రాక్ష ఆర్గనైజేషన్ మేనేజింగ్ డైరక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. వీటితో పాటు కరుంగళి, స్పటిక, నవరత్న మాలలు, సాలిగ్రాంలు, దక్షణావృత శంకులు ఈ ప్రదర్శనలో ఉంచామని తెలిపారు.

గురుకులాలను తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మంసంక్షేమ విభాగం, జూలై5 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులకు మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు కావాల్సిన ప్రణాళికలు ఇవ్వాలని కలెక్టర్ అనుదీప్ సూచించారు. శనివారం ఖమ్మం నియోజకవర్గంలోని ఎస్సీ, బీసీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలను కలెక్టర్ తనిఖీలు చేశారు. వసతి గృహాల భవనాలు, వంటశాలలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న మౌళిక వసతులపై ఆరా తీశారు. సోషల్ వెల్ఫేర్ గురుకులానికి రూ.1.50 కోట్లు మంజూరు చేశామని ఆయా పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. కోయచెలక క్రాస్ రోడ్డులోని మైనార్టీ గురుకులం పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలని సూచించారు. ఆయా సంక్షేమాధికారులు, పంచాయతీరాజ్ డీఈ మహేష్, కాంట్రాక్టర్ బాణోత్ కొండ పాల్గొన్నారు.



వంటశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

దేవాలయాల చైర్మన్ల ప్రమాణ స్వీకారం

నేలకొండపల్లి, జూలై5(ఆంధ్రజ్యోతి): నేలకొండపల్లిలోని శ్రీపార్వతి సమేత ఉత్తరేశ్వరస్వామి దేవాలయ ఛైర్మన్‌గా మార్తి చంద్రమౌళి, శ్రీరాజగోపాలస్వామి దేవాలయ ఛైర్మన్‌గా మన్నె రవి శనివారం ఆయా దేవాలయాల్లో ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈఓ శ్రీకాంత్, నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, మోర మల్లయ్య, రాయపూడి నవీన్, వెన్నపూసల సీతారాములు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, మైసా శంకర్ అర్చకులు కొడవటిగంటి శివయ్య, ముడుంబై రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ కరపత్రం ఆవిష్కరణ

ఖమ్మంమామిళ్లగూడెం, జూలై 5(ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని టీడీపీ జిల్లా నాయకుడు కేతినేని హరిశ్చంద్ర పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎన్ఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు కన్నేటి పృథ్వి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమస్యల పరిష్కారానికి దశలవారీ ఆందోళనకు తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ సిద్ధమవుతుందని, దీనిలో భాగంగానే 19న తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరిశ్చంద్ర, మాజీ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్, నాగండ్ల లక్ష్మణ్, చింత నిప్పు నాగేశ్వరరావు, టీఎన్ఎస్ఎఫ్ నేతలు తేజ, హరిహరన్, వీరన్న, అర్జున్, లక్ష్మణ్, కార్తీక్, రాజు, రాము పాల్గొన్నారు.

వివాహిత మృతి అనుమానాస్పదం

ఖమ్మంక్రైమ్ జూలై5(ఆంధ్రజ్యోతి): ఓ వివాహిత మృతి అనుమానస్పదంగా మారింది. ఈ సంఘటన శనివారం రాత్రి ఖమ్మం నగరంలో జరిగింది. త్రీటౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన కామార్థపు ఉషశ్రీ(31)కి నగరంలోని పంపింగ్‌వెల్ రోడ్డుకు చెందిన బండారు సునీల్ కుమార్‌తో 2017లో వివాహం జరిగింది. వీరిద్దరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. శనివారం రాత్రి సునీల్‌కుమార్ బయటకు వెళ్లి వచ్చేసరికి ఉషశ్రీ మంచంపై చనిపోయిఉంది. ఈ విషయం సునీల్ మృతురాలి బంధువులకు తెలిపాడు. దీంతో ఉషశ్రీ మృతిపై అనుమానం ఉన్నట్లు ఆరోపిస్తూ మృతురాలు తండ్రి పోలీసులకు ఫిర్యాదుచేశాడు. కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

పలువురు ఎంపీడీవోల బదిలీ

ఖమ్మంకలెక్టరేట్, జూలై5(ఆంధ్రజ్యోతి): గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా నుంచి ఇతర జిల్లాకు బదిలీ చేసిన పలువురు ఎంపీడీవోలను తిరిగి ఆయా జిల్లాకు కేటాయిస్తూ పంచాయతీరాజ్ రూరల్‌డెవలప్‌మెంట్ డైరెక్టర్ శ్రీజన ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఖమ్మంలో పనిచేస్తున్న జి.సురేందర్ ను జయశంకర్ భూపాలపల్లికి బదిలీ చేశారు. మహబూబాబాద్‌లో పని చేస్తున్న కాపూరి మహలక్ష్మిని ఖమ్మానికి బదిలీ చేశారు. ఖమ్మంలో పని చేస్తున్న జి.రవీందర్, ఎస్.కుమార్, బి వేణుగోపాల్‌రెడ్డి, పి.సరస్వతి, ఏ రోజారాణిలను మహబూబాబాద్‌కు బదిలీ చేశారు. మహబూబాబాద్‌లో పనిచేస్తున్న జి.రవీంద్రప్రసాద్, ఎన్ వివేక్‌రాం, డి.బాలరాజును భద్రాద్రి జిల్లాకు కేటాయించారు.

మొహర్రం వేడుకల్లో పాల్గొన్న మేయర్



ఖమ్మంకార్పొరేషన్, జూలై5 (ఆంధ్రజ్యోతి): మొహర్రం సందర్భంగా నగరంలోని చర్చి కాంపౌండ్, చెర్వు బజార్‌లో తంగేళ ఇమామ్ మే ఖాసీం తంగేళ షాకాశీం ఆశాకాన వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో శనివారం రాత్రి మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. మొహర్రం ఇస్లామిక్ సంవత్సరంలో మొదటి నెలగా ఉంటుందని, ముస్లీం సామాజిక, ఆధ్యాత్మిక దృష్టిలో ఎంతో ప్రాముఖ్య కలిగిన నెలగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మస్తాన్ ముజావర్, పాసి ముజావర్, సలీంబాబా, మహబూబ్ రహీం, గౌసి మీరా తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్‌దారుల డబ్బులు నిలుపుదల చేయొద్దు

తిరుమలాయపాలెం, జూలై5(ఆంధ్రజ్యోతి):మండలంలో పెన్షన్‌దారుల డబ్బులను బ్యాంకు అధికారులు నిలపుదల చేయవద్దని సీపీఎం ఆధ్వర్యంలో శనివారం సుబ్లేడు నాగార్జున గ్రామీణ బ్యాంకు మేనేజర్ మున్నాకు వినతిపత్రం అందించారు. వివిధ గ్రామాల్లోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు నెలనెలా అందిస్తున్న పించన్ డబ్బులను బ్యాంకు అధికారులు కోత విధిస్తూ హోల్డ్‌లో పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వశపొంగు వీరన్న, ముత్తయ్య, టి.నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

మానసిక పరిపక్వతకే హ్యాపీనెస్ క్లాసులు

ఖమ్మం ఖానాపురం హవేలి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మానసిక పరిపక్వత కోసం హ్యాపీనెస్ తరగతులు నిర్వహిస్తున్నామని బేబీమూన్ పాఠశాల కరస్పాండెంట్ కేసా. వీరన్న, డైరెక్టర్ కేసా. భాస్కర్ అన్నారు. శనివారం నగరంలోని బేబీమూన్ పాఠశాలలో నోబ్యాగ్ డే సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కథలు, ఆటపాటలు, సంభాషణలు, పలు క్రీడలు నిర్వహించారు. విద్యార్థులలో దాగిఉన్న అంతర్గతంగా దాగిఉన్న మేధస్సును బైటకు తీసేందుకు ఈ హ్యాపీనెస్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఏసీ ప్రీప్రైమరీ తరగతి గదులు, ఐఐటీ, నీట్ తరహా ఫౌండేషన్ తరగతులను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రతిభను పెంపొందించి ఆనందకరమైన అభ్యాసాన్ని, మంచి భవిష్యత్తును అందించేందుకు ఉపయోగపడుతాయన్నారు.



IN THE COURT OF THE HON'BLE VIII ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT L.B. NAGAR

I.A.No. 885,886 of 2014
IN
LGOP No.740 of 2016

Between:
Smt. Gokari Kamalamma & Another ... Petitioners
AND
K. Sreenivasa Rao & others ... Respondents

NOTICE

To
Bikkumala Srinivasa Rao S/o B.Mohan Rao, R/o H.No.2-4-104, Dabala Bazar, Khammam-507003. Whereas the petitioner named above has filed LGOP No.740 of 2016 against you and 35 others for declaring respondents as land grabbers and prosecute respondents as per land Grabbing Act and direct the respondents to deliver vacant possession and pay damages to petitioners. PLEASE take that the above LGOP stands posted to 15-07-2025 for your appearance. You are required to appear before the Hon'ble court on 15-07-2025 at 10:30 AM in person or through an advocate failing which, the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT//
D.Rama Krishna, Advocate
Flat No.504 & 506, Balaji Arcade, New Nallakunta, Hyderabad-44
Cell No.9848814343

విభజించి పాలించడమే బీజేపీ లక్ష్యం

సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మంరూరల్,జూలై5(ఆంధ్రజ్యోతి): ప్రజలను విభజించి పాలించడమే బీజేపీ లక్ష్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లిలోని ఓఫంక్షన్ హాల్లో పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు శనివారం జరిగియి. ఈ సందర్భంగా నున్నా రాజకీయ తీర్మానం అనే క్లాస్ బోధించారు. ప్రపంచ దేశాలు సైన్స్ వైపు పయనిస్తుంటే భారతదేశం మాత్రం తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏం జరుగుతుందో తెలియక అమాయక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజించి తమ పబ్బం గడుపుకోవడమే బీజేపీ విధానమన్నారు. ప్రజలను మతం పేరుతో విభజించి మూడు సార్లు అధికారం చేపట్టారన్నారు. ప్రజలు ఇప్పటికైనా కళ్లు తెరిచి రాబోయే ఎన్నికల్లో బీజేపీకి గట్టి బుద్ధి చెప్పాలన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఎటువంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్, జనసంఘ్ నాయకులు నేడు దేశభక్తి వల్లేవేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అనంతరం పార్టీ కార్యక్రమం- సీపీఎం విశిష్టత అనే అంశాన్ని డివిజన్ కార్యదర్శి బండి రమేష్ బోధించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు నండ్రా ప్రసాద్, మండలాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, పి.సంగయ్య, నందిగామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బడే సాహెబ్



ఖమ్మంచర్చికాంపౌండ్, జూలై5(ఆంధ్రజ్యోతి): దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా, ప్రస్తుత జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తున్న షేక్ బడే సాహెబ్‌ను కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కోర్ కమిటీ నాయకుడు షేక్ సలీం తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్టు ఆయన తెలిపారు. నూతన రాష్ట్ర అధ్యక్షుడు బడేసాహెబ్ మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తాని ఆయన తెలిపారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్‌ఫుల్లాసాహెబ్, సంఘం ఖమ్మం నగర అధ్యక్షుడు షేక్ లతీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ మీరా, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్‌పాషా, మహ్మద్ అబ్దుల్ కలాం, షేక్ మీరాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలి


నవీనజ్యోతి

వైరా, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పిల్లలు విద్యార్థి దశలోనే విలువలతో కూడిన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ప్రజాహిత బ్రహ్మకుమారీ ఈశ్వరి విద్యాలయం సంస్థ ఉపదేశకురాలు గీత, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఎల్.నవీనజ్యోతి పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసంలో భాగంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వెల్‌నెస్ హార్ట్ ఫుల్‌నెస్ సదస్సులో ఆమె మాట్లాడారు. విద్యార్థి దశలో మంచి క్రమశిక్షణతో చదివితే భవిష్యత్ ఎంతో సంతోషంగా గడపవచ్చని తెలిపారు.

సత్తుపల్లి సీఐగా శ్రీహరి


బాధ్యతలు చేపడుతున్న శ్రీహరి

సత్తుపల్లి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి పట్టణ సీఐగా తుమ్మలపల్లి శ్రీహరి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల మల్టీ జోన్-1 పరిధిలో ఈనెల 2వ తేదీన జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇదివరకు జిల్లాలో ఖానాపురంహవేలీలో సీఐగా పనిచేయగా మహిళా పోలీస్ స్టేషన్ నుంచి సత్తుపల్లికి శ్రీహరి వచ్చారు. కాగా ఇక్కడ ఎస్‌హెచ్ఓగా పనిచేసిన తెల్లబోయిన కిరణ్ ఐజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయనున్నారు.

సమ్మెను జయప్రదం చేయండి


గోడప్రతులను ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్మికులు

సత్తుపల్లిరూరల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమం కోసం ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షుడు అమర్లపూడి శరత్ పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి సింగరేణిలో గోడప్రతులను ఆవిష్కరించారు. మూడున్నర శతాబ్దాలలో కేంద్రంలో పాలకవర్గాలు కార్మిక హక్కులపై పలు స్థాయిల్లో నిరంతరం దాడి చేస్తూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కట్ల ప్రసాద్, కనకయ్య, జీ.శ్రీను, వై.సుందరరావు, కే.ఆనందరావు, బి.వెంకటేశ్వర్లు, కే.శ్రీను, అప్రోచ్, ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఏన్కూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లానాయకుడు ఎస్కే లాల్ మియా కోరారు శనివారం ఏన్కూరులో సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం నాయకులు కొండె వెంకటేశ్వర్లు, బిక్షం,ముత్యాలరావు, కిరణ్, కోటి, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

లింక్ రోడ్ల కోసం రైతుల ఆందోళన

» దారి లేక పంట పొలాలకు వెళ్లేందుకు అవస్థలు


గ్రీన్‌ఫీల్డ్ హైవేపై లింక్ రోడ్ల కోసం ఆందోళన చేస్తున్న రైతులు

వైరా, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నుంచి దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే పక్కన రైతుల వ్యవసాయ అవసరాల కోసం లింక్ రోడ్ల సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం గండగలపాడు రైతులు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ఆందోళన నిర్వహించారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే పక్కనున్న లింక్ రోడ్లను తమ అవసరాలకు వినియోగించుకునే అవకాశం కల్పించాలని గండగలపాడు రైతులు కోరారు. రూ.కోటి విలువైన సాగుభూములు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం బలవంతంగా తీసుకున్న ప్రభుత్వం రైతుల పంటపొలాలకు రహదారులు, పంటకాల్వలు లేకుండా అడ్డుగోడల నిర్మాణం చేశారని దీంతో రైతులు తమ వ్యవసాయ అవసరాలకు రహదారి సౌకర్యం లేకుండాపోయిందని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. రైతుల పంటపొలాలకు రహదారి సౌకర్యం కల్పించకపోతే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో రెండువైపులా రైతుల భూముల విభజన జరిగిందని అయితే ఒకవైపు దారి పూర్తిగా మూసుకుపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారని అందువల్ల లింక్‌రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం నాయకులు మల్లెంపాటి రామారావు, పుచ్చకాయల రామయ్య, కామినేని రవి, బాధిత రైతులు పాల్గొన్నారు.

వృద్ధులు, మానసిక దివ్యాంగులకు అన్నదానం

బోనకల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): బోనకల్‌లోని దివ్యదయాళ్, శాంతి నిలయాల్లోని వృద్ధులు, మానసిక దివ్యాంగులకు శనివారం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు తన మేనల్లుడు లేళ్ల కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేశారు. పండ్లు పంపిణీ చేశారు. రాయనపేట అంగన్‌వాడీ కేంద్రంలో స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్, చావా నాగేశ్వరరావు, చింతకాయల సతీష్, సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.

నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

మధిర రూరల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): నానోయూరియా వాడకంపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. మధిర, ఇల్లెందులపాడుల్లో రైతులు సాగుచేసిన పత్తి, మొక్కజొన్న పంటలను శనివారం వ్యవసాయ అధికారులు సందర్శించి నానో యూరియాపై అవగాహన కల్పించారు. ఏడీఏ విజయ్‌చంద్ర, ఏవో సాయిదీక్షిత్‌లు మాట్లాడుతూ.. నానో యూరియా వాడకం వల్ల మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయన్నారు. ఖర్చు తక్కువగానూ, పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించారు. 2-4మిల్లీలీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. నానోయూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. అలాగే ఆయిల్‌పామ్ పంటను కూడా సందర్శించి సాగు విస్తీర్ణాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

9న సీపీఐ మండల మహాసభ

వైరా, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9వతేదీన సీపీఐ వైరా మండల 17వ మహాసభను కమ్మవారి కల్యాణమండపంలో నిర్వహిస్తున్నామని మండల కార్యదర్శి యామాల గోపాలరావు తెలిపారు. శనివారం సీపీఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల మహాసభలో అయిలూరి శ్రీనివాసరెడ్డి స్థూపాన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు. సీపీఐ జాతీయ, జిల్లా నాయకులు బాగం హేమంతరావు, దండి సురేష్, ఎర్రా బాబు, దొండపాటి రమేష్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో గారపాటి అశోక్ పాల్గొన్నారు.

బీకేఎంయూ సెక్రటరీగా ఆదినారాయణ



సత్తుపల్లిరూరల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సీపీఐ అనుబంధ సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీకేఎంయూ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా దండు ఆదినారాయణ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. శుక్రవారం రాత్రి కొణిజర్లలో నిర్వహించిన జిల్లా మహాసభల్లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొలకొండ కాంతయ్య ప్రకటించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన ఆదినారాయణ నియామకం పట్ల సీపీఐ, అనుబంధ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎస్‌కే.రంజాన్‌బీ, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పాలకుర్తి వీరయ్య, రామలక్ష్మీ, మారయ్య, మారబోయిన రాజు, నాగరాజులు నియమితులయ్యారు.

ఎరువులు కొరత లేకుండా చూడాలి

కొణిజర్లజులై 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతులకు కొరత లేకుండ సరిపడ ఎరువులను అందించాలని అఖిల భారత రైతుకూలిసంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసీం కోరారు. శనివారం కొణిజర్లలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో డీఏపి. యూరియా వంటి ప్రధాన ఎరువులు లభ్యంకాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు వర్షాలు పడడంతో రైతులు పంటలను ముందుగానే సాగు చేశారని, రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు కావలసిన ఎరువులను ప్రభుత్వమే ఆన్‌లైన్ ద్వారా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్పొరేట్ల కోసమే కార్మిక చట్టాల రద్దు


రాజకీయ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న బొంతు రాంబాబు

ఏన్కూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసమే కార్మిక చట్టాలను రద్దు చేసిందని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. 8గంటల పని దినాన్ని, 12గంటలకు పెంచేందుకు కుట్ర జరుగుతుందన్నారు. యూనియన్లు పెట్టుకునేందుకు హక్కులను కాలరాస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం, చట్టబద్ద ఆదేశాలను న్యాయస్థానాల తీర్పులను బుట్ట దాఖలు చేస్తున్నారని విమర్శించారు. ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు ఎర్ర శ్రీనివాస్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు బాలాజీ, మండల కార్యదర్శి దంతెబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అదనపు ఎస్ఐగా హరిత

ముదిగొండ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో అదనపు ఎస్ఐగా హరిత శనివారం బాధ్యతలు చేపట్టారు. గత మూడునెలలుగా శిక్షణలో భాగంగా ఇదే పోలీస్‌స్టేషన్‌లో శిక్షణ పూర్తిచేసుకుని తొలి పోస్టింగ్‌లో అదే పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించేందుకు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు ఎస్ఐ హరిత సీఐ మురళీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

కక్షిదారుల సంతృప్తే న్యాయవాదులకు ముఖ్యం


శిక్షణకు హాజరైన న్యాయవాదులు

మధిరటౌన్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): కక్షిదారుల సంతృప్తే న్యాయవాదులకు ముఖ్యం అత్యంత సంతోషదాయకమని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. శనివారం సాయంత్రం మధిరలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో ఐఎఎల్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదులు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్, ప్రొఫెషనల్ ఎథిక్స్ అను అంశంపై మాట్లాడారు. ప్రస్తుత కాలంలో న్యాయవాదులు ఫీజులే ముఖ్యంగా పనిచేస్తున్నారని దానికంటే కక్షిదారల సంతృప్తే పదిరెట్లు ఫీజుతో సమానమని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాసనసభ, న్యాయవ్యవస్థ, కార్యనిర్వహక శాఖలలో ఎవరి పాత్ర వారిదేనని ఒకరి పాత్రలో మరొకరు చొచ్చుకు పోకూడదని అన్నారు. రాజ్యాంగంలోని సూత్రాలను శాసనసభలో చేసే చట్టాలు ఉల్లంగించినప్పుడు న్యాయవ్యవస్థ ఖచ్చితంగా సమీక్ష చేయాల్సిందేనన్నారు. న్యాయసమీక్ష అధికారం కోర్టులకు లేనప్పుడు ఈ వ్యవస్థ రూపం ప్రజాస్వామ్యంలో కనుమరుగైపోతుందన్నారు. యువత న్యాయవిద్య కోసం ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు, ఎంతమంది యువ న్యాయవాదులు న్యాయవ్యవస్థలోకి వస్తే న్యాయం త్వరగా, కక్షదారుడికి చవకగా దొరుకుతుందని అన్నారు. డిఫిన్స్ లాయర్ ఒక పరిశోదకుడిలా పనిచేయాలని న్యాయపరమైన అన్ని అంశాలు తెలుసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ జనార్ధన్, న్యాయవాది మామిడి హనుమంతరావు, ఐఎఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయ్‌భాస్కర్, నాయకులు పట్టాబి, వాసిరెడ్డి వెంకటేశ్వరావు, అమర్‌చంద్, కోటంరాజు, శాంతకుమారి పాల్గొన్నారు.

సత్తుపల్లి కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు

సత్తుపల్లి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి కోర్టులో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ అదనపు జిల్లా జడ్జీ మారగాని శ్రీనివాస్ ఫంక్షనింగ్ ఆఫ్ కోర్ట్స్‌పై జూనియర్ న్యాయవాదులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కోర్టుల పనివిధానం, సివిల్ కేసుల ఫైలింగ్, కోర్టు ఫీజులు చెల్లించడం, ఫైలింగ్ విధానాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ బీఎస్ఎన్.సుమబాల, సీనియర్ న్యాయవాదులు సాధు కృష్ణయ్య, నల్లగట్ల విజయకుమార్, ఎం.కృష్ణ, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

ముదిగొండ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కొమ్ము మహేష్ డిమాండ్ చేశారు. ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని వల్లభి రహదారిపై కళాశాల విద్యార్థులతో కలిసి శనివారం ఆందోళన చేపట్టారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకులు, పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు శ్రీనాథ్, భరత్, కల్యాణ్, సాయికృష్ణ, వరుణ్‌కుమార్, మనోజ్, పృథ్వీ, రమ్యశ్రీ, ప్రియాంక, రాజేశ్వరి పాల్గొన్నారు.

కృష్ణయ్యకు నివాళులర్పించిన సండ్ర

తల్లాడ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నూతనకల్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గొల్లమండల కృష్ణయ్యకు శనివారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృష్ణయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపార. మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, ఎంసీ మాజీడైరెక్టర్ నాయుడుశ్రీనివాసరావు, నారపోగు జమలయ్య, బలవంతం లోకేశ్వరరావు, రవీంద్ర పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక



ముదిగొండ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): వీ.వెంకటాయపాలెంలోని సెడార్ వ్యాలీ స్కూల్‌లో శుక్రవారం జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా జూనియర్ ఫుట్‌బాల్ పోటీల సెలక్షన్స్‌లో ముదిగొండ మండలం ఎడవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మీ, క్రీడల ఇన్‌చార్జ్ డి.శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలకు చెందిన దుశర్ల యశ్వంతి, దొంతగాని పావని పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థినులను హెచ్ఎం, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా కుంచం

తల్లాడ, జూలై 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం తల్లాడ మండల అధ్యక్షుడుగా కుంచం రామకృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల కమిటీ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి తాల్లూరి వేణు మాట్లాడుతూ.. రిటైర్డు ఉద్యోగుల విషయంలో ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలన్నారు. ఉద్యోగుల విరమణ తర్వాత రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను 16నెలలుగా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక ప్రయోజనాలు అందక ఆర్థిక ఇబ్బందులు,మానసిక క్షోభతో కొంతమంది రిటైర్డు ఉద్యోగులు మృతిచెందారని, ఇప్పటికైనా ప్రభుత్వం మానవతా దృక్పదంతో స్పందించి రిటైర్డు ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు నిధులు మంజూరుచేసి ఆదుకోవాలన్నారు. నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, లక్ష్మయ్య, తిరుపతిరెడ్డి, ఇందోజు బ్రహ్మం, పఠాన్‌మదర్ ఖాన్, ఎం.అనసూర్యమ్మ, మల్లిడి కోటేశ్వరరావు పాల్గొన్నారు

స్థానిక సంస్థల్లో విజయఢంకా మోగిస్తాం

» బీజేపీ నూతన అధ్యక్షుడిని కలిసిన నంబూరి


రామచంద్రరావును సన్మానిస్తున్న నంబూరి

సత్తుపల్లి, జూలై 5 (ఆంధ్రజ్యోతి): వచ్చే స్థానిక సంస్థలలో విజయఢంకా మోగిస్తామని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ నూతన అధ్యక్షుడిగా నియమితులైన రామచంద్రరావును శనివారం హైదరాబాద్‌లో నంబూరి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. విద్యావంతుడు, సీనియర్ అడ్వకేట్, ఆర్ఎస్ఎస్ భావజాలంతో పెరిగి బీజేపీలో కిందిస్థాయి నుంచి నేడు రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి ఎదిగిన రామచంద్రరావు నేతృత్వంలో ఈ సారి ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రధాని మోదీ పాలనలో సంక్షేమ పథకాల అమలులో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా బీజేపీకే అధికారం పట్టంకట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, వేంసూరు మండల పార్టీ అధ్యక్షుడు గొర్ల ప్రభాకరరెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు బాసరలో సీట్లు

సత్తుపల్లిరూరల్, జూలై5 (ఆంధ్రజ్యోతి): ఆర్‌జీయూకేటీ త్రిపుల్ ఐటీ-బాసరలో సత్తుపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు సీటు సాధించారు. పూరేటి హర్షిత (దుద్దేపూడి-తుంబూరు), పీ.లక్ష్మీప్రసన్న (రేజర్ల), కొనకళ్ల ధనదుర్గ, జోష్ణవి (కాకర్లపల్లి)లు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈవో నక్కా రాజేశ్వరరావుతో పాటు హెచ్ఎం, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల ఎస్ఎంసీ సభ్యులు అభినందనలు తెలిపారు.

ట్రిపుల్ ఐటీ ర్యాంకర్లకు పోలీసుల సన్మానం

వైరా, జూలై 5 (ఆంధ్రజ్యోతి): బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన మండలంలోని రెబ్బవరం హైస్కూల్ విద్యార్థులను వైరా పోలీసులు శనివారం సన్మానించారు. ఈ పాఠశాలకు చెందిన తిరుమలదాసు మాధురి, షేక్.జామినాలను ఎస్ఐ పి.రామారావు ఆధ్వర్యంలో పోలీసులు అభినందించి శాలువాలతో సన్మానించారు. రెబ్బవరం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు సమక్షంలో విద్యార్థులను అభినందించారు. .

లిఫ్టుల ఆధునికీకరణతో సాగునీటి రంగానికి ప్రాధన్యం


లింగాలలో మంగపతిని పరామర్శిస్తున్న మువ్వా

కల్లూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి) లిఫ్టుల ఆధునికీకరణతో సాగునీటి రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధన్యతనిస్తోందని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు చెప్పారు. మండలంలోని లింగాలలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లిఫ్టుల మరమ్మత్తులకు ఇప్పటికే తగిన కార్యచరణ రూపొందించటమే కాక నిధుల కోసం అంచనాలు తయారు చేసినట్లు ఆయన వివరించారు. సీతారామ ద్వారా సాగర్ ప్రాజెక్టు నీరు రాబోయే సీజన్‌లోపు భూములకు నీరు అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి తోపాటుగా జిల్లా మంత్రులు లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు ట్రయల్ రన్స్ ఇప్పటికే విజయవంతంగా నిర్వహించమని ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోని లింగాల, చెన్నూరు గ్రామాల్లో పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి మోహనరావు, మట్టూరి జనార్ధన్, దేవరపల్లి వెంకటేశ్వరరావు, మద్దినేని లోకేష్, తాళ్ల వెంకటేశ్వరరావు, శ్రీను, గోపాలరావు, ఉపేందర్ పాల్గొన్నారు

బీసీ భవనానికి స్థలాన్ని కేటాయించాలి

» అధికారులకు వినతి ప్రతం అందజేత


వినతి పత్రం అందిస్తున్న అఖిల పక్ష నాయకులు

కల్లూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి) కల్లూరు పట్టణ కేంద్రంగా బీసీ సంక్షేమ భవనానికి ప్రభుత్వ పరంగా స్థలాన్ని కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున అఖిల పక్ష నాయకులు కల్లూరు ఆర్డిఓ, తహసిల్దార్‌ను కలిసి శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గ ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నందున వారికి పలు కార్యక్రమాల నిర్వహణకై తగిన భవనం అవసరం ఉన్నందున ముందుగా స్థలం కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాగంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆర్డిఓ, తహిసల్దార్లకు వినతిపత్రం అందించటమే కాకుండ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటాలను అందించి సత్కరించారు. అఖిల పక్ష సంఘాల నాయకులు బయ్యారపు నరేందర్, బాగం ప్రభాకరచౌదరి, బాలసౌరి, ఎస్కె బాజి, బొడ్డు కృష్ణ, నరిసింహారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సోలార్ లైట్లు వితరణ

ఏన్కూరు, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు జానకిరామయ్య, సరోజిని దంపతులు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సోలార్‌లైట్లు, రెండు ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లను వితరణగా అందించారు. అక్కినాపురంతండా, గంగులనాచారం, కాలనీనాచారం, జన్నారం, గార్లొడ్డు అంగన్‌వాడీ కేద్రాలకు వీటిని పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో సీడీపీవో దయామణి, సూపర్‌వైజర్లు బతుకమ్మ, భవాని లయన్సుక్లబ్ సభ్యులు రాఘవరెడ్డి, ప్రభాకరరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, సుశీల, వాణి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

చింతకాని, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన ఆలస్యం గోవిందమ్మ (54) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోవిందమ్మ 2014 నుంచి క్యాన్సర్‌తో బాధపడుతోంది. మందులు వేసుకోలేక జీవితంపై విరక్తి చెంది గత నెల 30న పురుగుల మందు తాగింది. కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి అనంతరం మెరుగైన వైద్యం కొరకు హైద్రాబాద్ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. మృతురాలి కుమారుడు శివకృష్ణ శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

» మృతులకు పలు పార్టీల నివాళులు

చింతకాని, జూలై 5 (ఆంధ్రజ్యోతి): మున్నేటిలో నీట మునిగి మృతిచెందిన కాశిమల నాగగోపి, నందకిశోర్ మృతదేహాలకు శనివారం అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి. మృతదేహాలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్నిచ్చారు. నివాళులర్పించిన వారిలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జీ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, పెంట్యాల పుల్లయ్య, మడిపల్లి భాస్కర్



పుణ్యక్షేత్రాల బస్సు యాత్రలకు ఆదరణ


బస్సు యాత్రను ప్రారంభిస్తున్న ఆర్టీసీ డీఎం

సత్తుపల్లిరూరల్, జూలై 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ పుణ్యక్షేత్రాల దర్శిని పేరుతో ఏర్పాటు చేసిన బస్సు యాత్రలు భక్తిపారవశ్యంతో సాగుతున్నాయని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం యూ.రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం తెల్లవారుజామున మూడు పుణ్యక్షేత్రాల యాత్రకు బయల్దేరిన బస్సును ఆమె ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పారిజాతకొండ, వాడపల్లి, ద్వారకా తిరుమల పుణ్యక్షేత్రాలకు ఏర్పాటు చేసిన డీలక్స్ బస్‌లో పట్టణానికి చెందిన శ్రీ భక్తాంజనేయ భజన బృందం సభ్యులు 40మంది బయల్దేరి వెళ్లారు. గతనెల 27న ఈ మూడు పుణ్యక్షేత్రాలకు బస్సు నడపగా ఆదరణ పెరిగిందని, సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను ఆశ్రయించాలని ఆమె కోరారు. అదేవిధంగా పంచభూతలింగ క్షేత్రాలలో ఒకటైన అరుణాచలేశ్వర స్వామి దేవాలయానికి సత్తుపల్లి నుంచి ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్‌ను ఈనెల 8వ తేదీ నుంచి నడపనున్నామని, ఆరోజు సాయంత్రం 7గంటలకు సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ నుంచి బయల్దేరి మార్గమధ్యలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనానంతరం 10వ తేదీ పౌర్ణమి నాడు అరుణాచలం చేరుకుంటుందని అన్నారు. గిరిప్రదక్షిణ అనంతరం తిరిగి సత్తుపల్లికి బయల్దేరుతుందని, పెద్దలకు రూ.5000, పిల్లలకు రూ.2510గా చార్జీ నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ కోసం సంస్థ వెబ్‌సైట్‌లో లాగిన్ 99599సర్వీస్ నంబర్‌తో రిజర్వేషన్ చేసుకోవాలని చెప్పారు. ఇతర ఖర్చులు భక్తులే సమకూర్చుకోవాలని, పూర్తి వివరాలకు 9866619189, 9542698518 నెంబర్లకు సంప్రదించాలన్నారు.